AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
గురువారం 15, మే 2025 | సంపుటి : 15 సంచిక : 198 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల:రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్



# చీఫ్ జస్టిస్‌గా బీఆర్ గవాయి

- ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి
- పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని
- 2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు

న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు.

వార్త 2లో

## పేదల జీవితాలతో చెలగాటమా!?

- రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా?
- మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర్ఖపు చర్య
- నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి??
- బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు
- మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?
- 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు.

వివరాలు 2లో..

# సమాచార కమిషనర్ల ప్రమాణం



## అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి


హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : కొత్తగా నియమితులైన రాష్ట్ర సమాచార కమిషనర్లు బుధవారం ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్లుగా బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ ప్రమాణ స్వీకారం చేసారు. వీరిని సిఎం రేవంత్ రెడ్డి అభినందిం చారు.



## నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..



వార్త 2లో




వార్త 2లో

## పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్

స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటన

# సిఎంను కలిసిన సందీప్ సుల్తానియా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ఫైనాన్స్ సెక్రటరీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సందీప్ సుల్తానియా మర్యాదపూర్వకంగా కలిసారు. వివిధ హోదాల్లో పనిచేసిన సందీప్ అపార అనుభం గడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్న సందర్భంగా ఆయన ఫైనాన్స్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ ఆయనకు అభినందనలు తెలిపారు.



## వరంగల్‌లో అందాల అతివల సందడి

- సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు
- వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన



2

వార్త 2లో



## భారత ప్రభుత్వం కీలక నిర్ణయం

చైనా ప్రభుత్వ అధికార మీడియా ఖాతాల నిషేధం

# పేదల జీవితాలతో చెలగాటమా!?

### రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా?

### మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర్ఖపు చర్య

### నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి??

### బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు

### మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?

### 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు

### కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్

### స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటన

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్ ఇచ్చింది. ఓవైపు భారత్‌తో పాక్ యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ.. తాము పాక్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటించుకుంది. తమకు తామే స్వతంత్ర దేశంగా ఏర్పడినట్టు వెల్లడించింది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సన్నాహాలు చేస్తున్నామని రాజధాని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ భవనం ఫొటోలు జాతీయ చిహ్నం జాతీయ గీతాన్ని సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేస్తుంది బలూచిస్థాన్. 70 ఏళ్లుగా బలూచిస్తాన్ ప్రజలను పాక్ అణచివేస్తుందంటూ ప్రధాని మోడీకి, ఐక్యరాజ్యసమితికి బలూచ్ వెల్ఫేర్ అసోసియేషన్ లేఖ రాసింది. తమను స్వతంత్ర దేశంగా గుర్తించాలని అందులో పేర్కొంది. భారత్ సహా ఇతర దేశాలు తమ ఎంబసీలు ఏర్పాటు చేసుకోవాలని కోరింది.

## భారత ప్రభుత్వం కీలక నిర్ణయం

### చైనా ప్రభుత్వ అధికార మీడియా ఖాతాల నిషేధం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత సాయుధ బలగాలపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నాయన్న కారణంతో భారత ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. చైనా ప్రభుత్వ అధికార మీడియా సంస్థలైన గ్లోబల్ టైమ్స్ మరియు జిన్హువా కు చెందిన ఎక్స్ ఖాతాలను నిషేధించింది. ఈ సందర్భంగా, చైనాలోని భారత రాయబార కార్యాలయం ఇటీవల వాటిని తప్పుడు వార్తల ప్రచారం చేయొద్దని హెచ్చరించినా, అవి తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని కొనసాగించడంతో ఈ చర్య తీసుకుంది. పాకిస్థాన్ అనుకూల ఖాతాలు మరియు కొన్ని అంతర్జాతీయ మీడియా వేదికలు భారత రాఫెల్ యుద్ధ విమానం కూల్చివేశారన్న తప్పుడు వార్తను వైరల్ చేయగా, పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందం దానిని తప్పుడు సమాచారం అని ఖండించింది. పాకిస్తాన్ ప్రచారం చేసిన ఫోటో 2021లో పంజాబ్‌లోని మోగా జిల్లాలో కూలిన మిగ్-21 కు సంబంధించినదని అధికారికంగా స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాల పేర్ల మార్పుపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందన ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు చైనా నకిలీ పేర్లు పెట్టడాన్ని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. "అరుణాచల్ ప్రదేశ్ భారతదేశానికి విడదీయరాని భాగం" అని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ు "చైనా ఎన్నిసార్లు పేర్లు పెట్టినా వాస్తవం మారదు" అని పేర్కొన్నారు.

# వరంగల్‌లో అందాల అతివల సందడి

### సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు

### వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

: మిస్ వరల్డ్ కంటెస్టంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు.అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# చీఫ్ జస్టిస్‌గా బిఆర్ గవాయి

### ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి

### పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని

### 2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి

### సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు





**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?ర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమిలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు. కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశించింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ కేసును న్యాయమూర్తులు అరుణ్ మిశ్రా, భూషణ్ గవాయ్, కృష్ణ మురారిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రశాంత్ భూషణ్ పోస్టు కోర్టు ధిక్కారమని బెంచ్ తేల్చింది.

# నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

### 12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు

### పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

### హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్

### సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం

### హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు

**కాళేశ్వరం, అక్షిత ప్రతినిధి :**

జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హెూమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్టం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

# ప్రభుత్వ స్థలం లో బస్ షెల్టర్ నిర్మాణం అడ్డుకుంటున్న పక్క బిల్డింగ్ ఓనర్

## అధికారులతో చర్చించి దగ్గరుండి పనులు పర్యవేక్షించి నిర్మాణం చేయించిన స్థానిక 25 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోచమ్మ మైదానం రుద్రమ దేవి సెంటర్ సమీపం లో గతం లో ఉన్న బస్ షెల్టర్ కూల్చిన ప్రైవేట్ వ్యక్తులు ఇపుడు మరలా ప్రభుత్వ స్థలంలో బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టిన ఆర్టీసీ అధికారులు.కానీ ప్రక్కనే ఉండే బిల్డింగ్ ఓనర్ మాత్రం తనకు మున్సిపల్ పెర్మిషన్ ఉన్నదని, ఇక్కడ నిర్మాణం చేయొద్దని మాకు అడ్డుగా నిర్మిస్తే ఉర్కునేది లేదని అంటూ అధికారులతో వాగ్వాదం.ఆర్టీసీ మహిళ అధికారిని పైకి ఇనుప రాడ్డుతో దాడి చేయబోయిన పక్క బిల్డింగ్ ఓనర్లు. ప్రభుత్వ స్థలంలో బస్ షెల్టర్ నిర్మాణం చేస్తుంటే అడ్డుపడి,మహిళా అధికారి స్థానిక కార్పొరేటర్ తో సైతం వాగ్వాదానికి దిగిన పక్కన ఉండే బిల్డింగ్ ఓనర్లు.ప్రభుత్వ స్థలం లో ప్రజల కోసం బస్ షెల్టర్ నిర్మిస్తుంటే ప్రైవేట్ వ్యక్తి అడ్డుకోవడం తో,స్థానిక 25 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష,శ్రీమాన్ లు అనేక సార్లు ప్రజల శ్రేయస్సు కోరి గతం లో ఎన్నో ఏండ్ల నుండి ఉన్న బస్ షెల్టర్ ను ప్రైవేట్ వ్యక్తుల ప్రోద్బలం తో కూల్చిన అప్పటి పాలకుల ద్వంద నీతికి నిరసనగా వాస్తవాలు వివరిస్తూ ,నగర మేయర్ ,కమిషనర్,ఆర్టీసీ అధికారులకు మీడియా దృష్టికి తీసుకురాగా ఎట్టకేలకు పనులు నిర్వహిస్తుంటే అడ్డుకున్న ప్రైవేట్, పక్క బిల్డింగ్ ఓనర్ పై చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాలని ఆవేదనతో ఎదురు చూస్తున్న ప్రయాణ ప్రాంగణ బాదిత ప్రజలు.ఎట్టకేలకు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం క్షేత్ర స్థాయిలో దగ్గరుండి బస్ షెల్టర్ నిర్మాణం పనులు పర్యవేక్షించి పనులు పూర్తి చేయించి షెల్టర్ ను ఉపయోగం లోకి తెచ్చిన కార్పొరేటర్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# పడి లేచిన కెరటం రాయల శేషగిరిరావు

## -ఉన్నత విలువలతో కూడిన రాజకీయాల్లో రాణించిన నాయకుడు రాయల

## -రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఉన్నత విలువలతో కూడిన రాజకీయాల్లో రాణించిన గొప్ప నాయకుడు రాయల వెంకట శేషగిరిరావు అని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నాడు తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో కీర్తిశేషులు రాయల శేషగిరిరావు నివాసానికి తల్లాడ మండలం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాయల అభిమానులతో కలిసి వెల్లి ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించిన రాయల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాయల శేషగిరిరావు 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో తన ప్రధాన అనుచరుడుగా 20 సంవత్సరాలు పాటు ఆయనతో అనుబంధం ఉందన్నారు. రాయల తాను రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నామన్నారు. ఆయనకు రావాల్సిన పదవులు రాలేదనీ అయినా ఏనాడు నిరుత్సాహానికి గురికాలేదనీ ఆయన పడి లేచిన కెరటంలా ముందుకు సాగారన్నారు. ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై పని చేశారని రైతు నాయకుడిగా రైతాంగ సమస్యలపై పోరాడి వారి గుండెల్లో చిరస్థాయిగా ఇప్పటికీ, ఎప్పటికీ నిలిచి ఉంటారన్నారు. రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తూ రైతు నాయకుడిగా డిసిసిబి డైరెక్టర్ గా డీసీఎంఎస్ చైర్మన్ గా ఎనలేని కృషి చేశారని తెలిపారు. రాయల ఒక తల్లాడ మండలం కు మాత్రమే పరిమితమైన వ్యక్తి కాదు ఆయనకు జిల్లా వ్యాప్తంగా అభిమానులు ఉన్నారని ఆయన ద్వారా ఎందరో లబ్ధి పొందినారన్నారు. రాయల లేని లోటు ఇటు కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటన్నారు. అనంతరం అదే గ్రామంలో కొండపల్లి చంద్రశేఖర్ ఇటీవల మరణించారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కూడా నామ పరామర్శించారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్ వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మోరంపూడి ప్రసాదరావు మొండితోక జయకర్ రంగిశెట్టి కోటేశ్వరరావు వజ్రాల రామిరెడ్డి బద్దం కోటిరెడ్డి కేతినేని చలపతిరావు మువ్వ మురళీధర్ రావు నాయుడు శ్రీను మాజీ ఎంపీటీసీ కోపేల కనకయ్య, నూతనకల్ మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ సూతగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐ కరుణాకర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపిజే బృందం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా నూతన బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ ని ఎంపిజే (మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్) జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ తన నాయకులతో మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సయ్యద్ రఫీ సభ్యులు ఖలీల్ జానీ పాల్గొన్నారు.

# - పోలీస్ యూనిఫాం అనేది సమాజంలో ఒక గుర్తింపు

## - ప్రజల రక్షణ మన ప్రధానమైన గురుతర బాధ్యత.





**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల నందు పని చేస్తూ 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న 64 మంది కానిస్టేబుల్ లకు కౌన్సిలింగ్ నిర్వహించి కోరిన చోటుకు బదిలీ చేసిన జిల్లా ఎస్పి నరసింహ . ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో పోలీస్ యూనిఫాం కు సమాజంలో ప్రత్యేకమైన స్థానం ఉన్నది, ప్రజల దృష్టి మనపై ఉంటుంది, ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేయాలి అన్నారు, సమాజ రక్షణ, పౌరుల రక్షణ మన ప్రధాన విధి , గురుతరమైన బాధ్యతగా అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ సిబ్బంది కష్టపడి పని చేస్తారు అని పేరు ఉన్నది ఆ పేరును, పోలీసు శాఖ గౌరవాన్ని, యూనిఫాం గౌరవాన్ని కాపాడుతూ పని చేయాలి. మీరు కష్టపడి పని చేయాలని కోరుతున్నాను అన్నారు. తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపినారు. స్టేషన్ పరిధిలో జరిగే సాంఘిక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయాలని సూచించారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి చేయాలి అన్నారు. అదనపు ఎస్పి మాట్లాడుతూ ఎస్పి మీరు కోరుకున్న పోలీస్ స్టేషన్ కు పోస్టింగ్ ఇచ్చారు, అధికారుల అంచనాలకు అనుగుణంగా పని చేయాలని అన్నారు. పోలీసు సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ సిబ్బందికి అందరికీ అనుకూలంగా బదిలీ చేశారు అని ఎస్పి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగబుషన్ రావు, పోలీసు సంఘం అధ్యక్షులు ఆర్ ఎస్ ఐ మహేష్, సిబ్బంది ఉన్నారు.

# మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొంటున్న సుందరీమణులు వరంగల్ వస్తున్న సందర్భంగా ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా యంత్రాంగం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మిస్ వరల్డ్- 2025 పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు గ్రేటర్ వరంగల్ నగరానికి బుధవారం వస్తున్న సందర్భంగా మంగళవారం రాత్రి గ్రేటర్ వరంగల్ నగర



మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, కుడా చైర్మన్ ఇనగాల మెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, కల్చరల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ హన్మకొండలోని కాళోజీ జంక్షన్ వేయిస్తంభాల ఆలయం తో పాటు ఖిలా వరంగల్ లో ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ కి చెందిన బొర్రా ఉప్పలయ్య కుమారుని వివాహ వేడుక కార్యక్రమం బైపాస్ రోడ్డు లోనీ పివిఆర్ గార్డెన్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జున పుప్రద్యుమ్న చారి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి కిషన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో పిడమర్తి రవి జన్మదిన వేడుకలు

## -కేకు కట్ చేసిన దండోరా నేత కొరిపల్లి శ్రీనివాస్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం రేవతి సెంటర్లో మాదిగ ఉపకుల సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ పిడిమర్తి రవి జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటికాల లత మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు విజయకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ పెరమర్తి రవి జన్మదిన వేడుకలో ముఖ్య అతిథిగా డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొని కేక్ కట్ చేసిన అనంతరం రవికి శు భాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. పిడమర్తి రవి మాదిగ ఏబిసిడి వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలు చేసిన నాయకుడని ఉద్యమ కేసుల్లో ఉండి జైలు జీవితాలు గడిపిన ఉద్యమ చరిత్ర రవి కి ఉందన్నారుఏబిసిడి సాధించేవరకు 30 ఏళ్లు పోరాడిన చరిత్ర అయిందన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఓయూ విద్యార్థినేతగా అనేక పోరాటాలు చేసిన ఘనత ఆయనది అన్నారు. మచ్చలేని నిస్వార్థ నాయకుడగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇటుకల లత విజయకుమార్ జంగం వెంకయ్య కుక్కల కృష్ణ సంగమ్మ లక్ష్మిసురేషు పుల్లూరు శ్రీను బిక్షం ముత్తయ్య రాములు కళావతి పాప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# ప్రపంచ సుందరిమణులను సాధరంగా ఆహ్వానించిన వరంగల్ సీపీ





**అక్షిత బ్యూరో :**

మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా హెరిటేజ్ టూర్ లో భాగంగా హన్మకొండ, వరంగల్ పర్యటనకై ఈ రోజు సాయంత్రం హరిత కాకతీయకు చేరుకున్న వివిధ దేశాలకు చెందిన సుందరిమణులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,జిల్లా కలెక్టర్ డా,సత్య శారద ,గ్రేటర్ వరంగల్ కమిషనర్ డా,అశ్విని తానాజి వాఖడే ,ఇతర అధికారులు సాధరంగా ఆహ్వానించారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# వక్ఫ్ చట్ట సవరణ- మైనారిటీలపై దాడి

**వక్ఫ్ అన్నది అరబిక్ పదం. మత పరమైన, దాతృత్వ పరమైన లక్ష్యాలతో ఏర్పడిన ఆస్తిని వక్ఫ్‌గా పరిగణిస్తారు. ఒకసారి వక్ఫ్ ఆస్తిగా ఏర్పడ్డాక%ౕ%దానిని వెనక్కు తీసుకోడానికి గాని, వేరే వాళ్ళు స్వాధీనం చేసుకోడానికిగాని, ఇతరులకు అమ్మడానికి గాని వీలు లేదు. దేశంలో భారతీయ రైల్వే తర్వాత అతి ఎక్కువ భూమి వక్ఫ్‌ల వద్దే ఉందని ప్రకటించారు. ఆ తర్వాత ఈ విస్తారమైన, విలువైన భూమిని ఏవిధంగా చేజిక్కించుకోవాలన్నది చర్చ జరిగింది. ఈ భూమిలో అధిక భాగం పట్టణ ప్రాంతాల్లో ఉంది. అందుచేత దాని విలువ చాలా ఎక్కువగా ఉంటుంది. భూదాహంతో తహతహలాడుతున్న కార్పొరేట్ వ్యక్తుల కళ్ళు ఈ వక్ఫ్ భూముల మీద పడ్డాయి. ఇందుకు ఒక ఉదాహరణ అంబానీది. ముంబైలో చట్ట విరుద్ధంగా చాలా విలువైన వక్ఫ్ భూమిని అంబానీ కొనుగోలు చేసి అక్కడ తన భార్య కోసం రూ.16,000 కోట్లు వెచ్చించి ఒక రాజమహల్ నిర్మించాడు. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉంది. బహుశా అంబానీ ఈ కేసు ఓడిపోవచ్చు. ఇటువంటి కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడడానికి, వాళ్ళ మరిన్ని వక్ఫ్ భూముల్ని చేజిక్కించుకోడానికి వీలుగా మోడీ ప్రభుత్వం ఆ వక్ఫ్ భూముల మీద పెత్తనాన్ని తన చేతుల్లోకి తీసుకోడానికి వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో వక్ఫ్ సవరణ చట్టం-2025ను పరిశీలించాలి. మోడీ ప్రభుత్వ హయాంలో మైనారిటీలు ఎడతెగని బాధలు అనుభవిస్తున్నారు. ముస్లింల జీవితాలలోని అన్ని పార్శ్వాలలోకీ వివక్షత చొచ్చుకుపోతున్నది.**




ముస్లింలు ఈ దేశానికి చారిత్రికంగా అందించిన అభివృద్ధిని తుడిచివేయడానికి ప్రయత్నిస్తున్నారు. సమాజంలో లౌకిక, హేతుబద్ధ భావాలను వ్యక్తం చేసేవారి గొంతుకలను నొక్కేస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో బిజెపి ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి సవరణ తేవడం వెనుక ఉద్దేశం ముస్లిం మహిళలకు ప్రయోజనాలు కల్పించడం కోసమేనని ప్రకటిస్తోంది. ఇంతకన్నా మోసపూరితమైనది, అసంబద్ధమైనది ఇంకొకటుంటుందా? సుల్తానుల, మొఘల్ చక్రవర్తుల కాలంలో%ౕ% ముస్లిం ప్రజల ప్రయోజనాల కోసం%ౕ%ఈ వక్ఫ్ ఆస్తులు ఇస్లామిక్ ఆచారాల ప్రకారం ఏర్పడ్డాయి. 1932లో బ్రిటిష్ ప్రభుత్వం ఈ సాంప్రదాయాలను అన్నింటినీ ఒక చట్ట రూపంలోకి తెచ్చి వక్ఫ్ చట్టం చేసింది. వక్ఫ్ చట్టాన్ని 1959లో, 1964లో, 1969లో, 1984లో సవరించారు. ఇవన్నీ చిన్న చిన్న మార్పుల కోసమే జరిగాయి. కొత్తగా తలెత్తుతున్న అవసరాలకు అనుగుణంగా, ఇస్లామిక్ పండితుల, ముస్లిం సంస్థల సలహాల మేరకు ఈ సవరణలు చేశారు. ఆ తర్వాత ఒక జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ ఈ చట్టాన్ని లోతుగా అధ్యయనం చేసింది. అనంతరం ఆ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు 1995లో సమగ్రమైన వక్ఫ్ చట్టాన్ని చేశారు. ఈ చట్టం ప్రకారం వక్ఫ్ వ్యవహారాలను నిర్వహించేందుకు, పర్యవేక్షించేందుకు వక్ఫ్ బోర్డులు ఏర్పడ్డాయి. ప్రతీ వక్ఫ్‌నూ ఒక ముతావాలి లేదా ఒక ముతావాలి కమిటీ నడుపుతాయి. ఈ కమిటీలో ఆస్తిని దానం చేసినవారు, ఇతర ముస్లిం సభ్యులు ఉంటారు. వారు ఇస్లాం చట్టాల, సాంప్రదాయాల ప్రకారం వక్ఫ్‌లను నిర్వహిస్తారు. ఈ కార్యకలాపాలనన్నింటినీ పర్యవేక్షించడానికి, మార్గదర్శకత్వం నెరపడానికి ప్రతీ రాష్ట్రంలోనూ ఒక వక్ఫ్ బోర్డు ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వంలోని ఒక సీనియర్ అధికారి ఈ బోర్డుకు ముఖ్య కార్యనిర్వాహక అధికారిగా (సిఇవో) ఉంటారు. అన్ని వక్ఫ్‌లు రిజిస్టరు చేసుకునివుండాలి. వాటి వార్షిక ఆదాయ వ్యయాల వివరాలను వక్ఫ్ బోర్డుకు ప్రతీ ఏడూ సమర్పించాలి. ఎక్కడైనా వివాదం తలెత్తితే దానిని వక్ఫ్ బోర్డు వక్ఫ్ చట్టాల ప్రకారం పరిష్కరించాలి. ఒకవేళ పరిష్కారం కాకుండా మిగిలిపోతే ఆ వివాదాన్ని కోర్టుకు నివేదిస్తారు. వక్ఫ్ చట్టం అమలులో చాలా బలహీనతలు పొడచూపాయి. ఉదాహరణకు:1995 చట్టం వక్ఫ్ నిబంధనలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత ఇచ్చింది. కాని చాలా రాష్ట్రాలు నేటికీ ఆ నిబంధనలను రూపొందించలేదు. కేంద్ర ప్రభుత్వం ఒక కేంద్ర వక్ఫ్ కమిషనర్‌ను నియమించాలని ఆ చట్టం ఆదేశించింది. కాని కేంద్ర ప్రభుత్వం ఆ ఆదేశాన్ని సైతం అమలు చేయడంలో విఫలమైంది. ప్రభుత్వాలవైపు నుండి తలెత్తిన పలు లోపాల కారణంగా అనేక సమస్యలు పుట్టుకొస్తున్నాయి. వక్ఫ్‌ల నిర్వహణలో అవకతవకలు, అవినీతి వంటివి చోటు చేసుకుంటున్నాయని, వక్ఫ్ ఆస్తులు కబ్జా అయిపోతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ తప్పులకు కేవలం ముస్లిం ప్రజానీకాన్ని లేదా ఆ వక్ఫ్ సంస్థలను మాత్రమే నిందించడం సరైనదేనా? వ్యవస్థాగతంగా ఉన్న అనేక లొసుగుల వలన, పర్యవేక్షణా లోపాల వలన ఇవి ఎక్కువగా జరుగుతున్నాయి. ఇప్పుడున్న చట్టాన్ని కట్టుదిట్టంగా, సమర్ధవంతంగా అమలు జరపడమే పరిష్కారం. ప్రభుత్వ నిర్వహణా లోపాలను సరిదిద్దుకోవడం మానేసి కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరించడానికి పూనుకుంది. అందుకు ఆ లోపాలనే సాకుగా చూపిస్తోంది. ఈ వైఖరి అంతిమంగా వక్ఫ్ లక్ష్యాలకు, దాని ప్రయోజనాలకు హానికరంగా తయారు కాగలదు. 1995 వక్ఫ్ చట్టానికి కేంద్ర ప్రభుత్వం ఏకంగా నలభై పైగా సవరణలను ప్రతిపాదించింది. ఇందుకు సంబంధించిన బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపింది. ఆ కమిటీ చాలా తొందరపాటుగా వ్యవహరించి తన సిఫార్సులను ఇచ్చింది. ప్రతిపక్షాలకు చెందిన కమిటీ మెంబర్ల అభిప్రాయాలను నమోదు చేయలేదు. అక్కడితో ఆగకుండా వారందరినీ కమిటీ నుండి బహిష్కరించారు. కమిటీలోని పాలక పార్టీ సభ్యులు మాత్రమే కూర్చుని ఆ సిఫార్సులను ఆమోదించారు. ఆ సిఫార్సులన్నీ మైనారిటీలకు వ్యతిరేకంగా ఉన్నవే. కమిటీ నివేదికను స్పీకర్ త్వరగా ఆమోదించారు. వెంటనే ఆ బిల్లును లోక్‌సభ లోను, రాజ్యసభలోను మెరుపు వేగంతో ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకున్నారు. ఆ వెంటనే రాష్ట్రపతి ఆమోద ముద్ర కూడా పడిపోయింది. సవరించిన చట్టాన్ని వెంటనే అమలులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దాంతో భారీ ఎత్తున వక్ఫ్ భూములు కబ్జాలకు గురౌతాయన్న ఆందోళనలు తలెత్తాయి. మైనారిటీలలో ఇది భయాన్ని, ఆందోళనను కలుగజేసింది. దాంతో వారు దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలలో వేలాదిగా నిరసన ప్రదర్శనలకు దిగారు. అన్ని ప్రజాస్వామిక, ప్రతిపక్ష పార్టీలూ వారికి మద్దతుగా నిలిచాయి. వక్ఫ్ చట్ట సవరణను వెనక్కి తీసుకోవాలన్న వారి డిమాండ్‌ను పూర్తిగా సమర్ధించాయి. ముందే వివరించినట్టు,

# రెవెన్యూ కూల్చివేతలు..

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు. కేసులు నమోదు చేస్తాం..



**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో సర్వేనెంబర్ 454 లో ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికుల సమాచారం మేరకు. గండి మైసమ్మ మండల తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ వెంటనే ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలపై పరిశీలన చేసి చర్యలు చేపట్టాలని. ఆర్ ఐ రవి ఆదేశించారు అనంతరం తాసిల్దార్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాల పై సిబ్బందితొ జెసిబి సాయంతో ఒక రూము రెండు బేస్మెంట్లు కూల్చివేతలు చేపట్టారు..కూల్చినచోట మళ్లీ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా సహించేది లేదు కేసులు నమోదు చేస్తాం ఆరే.రవి హెచ్చరించారు..



# 'స్వర్ణాంధ్ర సంకల్పం'..

## ఈ నెల 21, 22, 23లలో పల్లె బాట పాల్గొననున్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, శాఖాధిపతులు

**అమరావతి, అక్షిత బ్యూరో :**

ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో పాటు శాఖాధిపతులు ఈ నెల 21, 22, 23 తేదీల్లో పల్లె బాట పడుతున్నారు. స్థానిక సచివాలయంలో కానీ, అంగన్‌వాడీ కేంద్రం/పాఠశాల భవనంలో కానీ రెండు రాత్రులు నిద్ర చేస్తారు. మూడు పగళ్లు అక్కడే ఉంటారు. ప్రజల సాధకబాధకాలు తెలుసుకుంటారు. సివిల్ సర్వీసు అధికారులంతా పల్లె నిద్ర చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళిక శాఖ ఈ మేరకు కార్యాచరణను సిద్ధం చేస్తోంది.ఈ కార్యక్రమానికి 'స్వర్ణాంధ్ర సంకల్పం' అని పేరు పెట్టారు. దీనికి సంబంధించి ఇప్పటికే ముసాయిదా మార్గదర్శకాల్ని రూపొందించారు. వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి ఆయన సూచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోనున్నారు. కార్యక్రమ అమలుకు సంబంధించి త్వరలో అధికారులకు కార్యశాల నిర్వహించనున్నారు. పల్లెలకు వెళ్లే అధికారులు రాజకీయ నేతలకు దూరంగా ఉండాలి. వారి ఇళ్లకు వెళ్లకూడదు. ఉక్కపోతగా ఉందనో, దోమలు కుడుతున్నాయనో రాత్రి సమయాల్లో నేతల ఇళ్లలో బస చేయకూడదు. మొదటి రాత్రి ఎక్కడ నిద్రించాలి, రెండో రాత్రి ఎక్కడ నిద్రించాలో ప్రభుత్వమే సూచిస్తుంది. అక్కడే బస చేసి స్థానికులతో మాట్లాడాలి.స్వర్ణాంధ్ర సంకల్పం కార్యక్రమానికి సివిల్ సర్వీసు అధికారులను మాత్రమే పంపాలని తొలుత అనుకున్నారు. సెలవుల్లో ఉన్న వారిని మినహాయిస్తే రాష్ట్రంలో ఐఏఎస్‌లు 150 మంది, ఐపీఎస్‌లు 90 మంది, ఐఎఫ్ఎస్‌లు 50 మంది కలిపి 290 మంది ఉంటారు. వీరితో పాటు శాఖాధిపతుల్ని కూడా కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలని తర్వాత నిర్ణయించారు. వీరు సుమారు 100 మంది వరకు ఉంటారు. అంటే దాదాపు 400 మంది వరకు పల్లెనిద్రకు వెళ్లే అవకాశం ఉంది. ఎవరు ఎక్కడికి వెళ్లాలి? అనేదానిపై ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ సారథ్యంలోని ఉన్నతాధికారుల కమిటీ కసరత్తు చేస్తోంది. ప్రభుత్వ పథకాల అమలుపైనా అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలుసుకుంటారు. పథకాలు ఎలా అందుతున్నాయి? వాటి అమలులో సాధక బాధకాలేమిటి? ఇంకా ఏమైనా కోరుకుంటున్నారా? ప్రజల అవసరాలేమిటి? పథకాల్లో మార్పులు చేయాలా? అని వారి అభిప్రాయాలు తెలుసుకుంటారు. పొదుపు సంఘాలు, నీటి సంఘాలు, పాఠశాల కమిటీలతోనూ చర్చిస్తారు. స్వర్ణాంధ్ర సంకల్పం కార్యక్రమానికి ప్రత్యేక యాప్ రూపొందించారు. అధికారులు తమ ప్రతి కార్యక్రమానికి సంబంధించిన అంశాన్నీ అందులో నమోదు చేయాలి. పల్లెబాటలో పాల్గొని వచ్చాక తాము గమనించిన అంశాలపై అధ్యయన వివరాలనూ యాప్‌లో పొందుపరచాలి. వాటన్నింటినీ ప్రణాళిక శాఖ క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తుంది.రెండు రాత్రులు, మూడు పగళ్లు అక్కడే ఉండే అధికారులు స్థానికంగా ప్రభుత్వ సేవలు అందే ప్రతి చోటుకూ వెళతారు. తొలుత గ్రామ/వార్డు సచివాలయానికి వెళ్లి అక్కడి సిబ్బందితో మమేకం అవుతారు. సచివాలయంలో ఎంతమంది ఉంటారు? ఏ బాధ్యతలు చూస్తున్నారు? పని ఒత్తిడి ఏమైనా ఉందా? అని వారితో మాట్లాడతారు. వారి సమస్యలు తెలుసుకుంటారు. గ్రామంలో దీర్ఘకాల సమస్యలు ఏంటి? ఎలాంటి అర్జీలు వస్తున్నాయి? పరిష్కారం అవుతున్నాయా? తదితర అంశాలను వారి నుంచి తీసుకుంటారు.మూడు రోజుల స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా అధికారులు గ్రామంలో పాఠశాల, ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం, రైతు సేవా కేంద్రం, అంగన్‌వాడీ, రేషన్ దుకాణం, పశు వైద్యశాలలకు వెళ్తారు. అక్కడ ఏర్పాట్లు, ఇబ్బందులు, పౌరులకు అందుతున్న సేవలు తెలుసుకుంటారు. పాఠశాలల్లో విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, తాగునీరు, మౌలిక సౌకర్యాలకు సంబంధించి విద్యార్థులతో మాట్లాడతారు.రైతులతో మాట్లాడి గ్రామంలో పండించే పంటలు, చీడపీడలు, వాటి నివారణలో అధికారుల సలహాలు, సూచనలు పంటలకు మద్దతు ధరలపై ఆరా తీస్తారు. రేషన్ దుకాణాలు, వాహనాలు (ఎండీయూ-మొబైల్ డెలివరీ యూనిట్) పనితీరు, నిత్యావసరాల పంపిణీపైనా వివరాలు తీసుకుంటారు. ఆరోగ్య ఉపకేంద్రాలు, ఆసుపత్రుల్లో సేవలు, మందుల లభ్యత పశువైద్య సేవలు, దాణా పంపిణీ, మందుల సరఫరా ఎలా అందుతున్నాయో పరిశీలిస్తారు.

# పండుగ వాతావరణంలో మహానాడు నిర్వహించాలి

**మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**

**తెదేపా మహానాడుకు ఏర్పాట్లు**

**మే 27 నుంచి కడపలో నిర్వహణ**

**మే 29న బహిరంగ సభ**

**ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చ**

**అమరావతి, అక్షిత బ్యూరో :**

మంగళగిరి తెలుగుదేశం పార్టీ మహానాడుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.. మహానాడును మే 27 నుంచి 28 వరకు కడపలో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు ఆయన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశమయ్యారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ఏటా మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నాం. పార్టీ కష్టకాలంలో ఉన్నా. అధికారంలో ఉన్న మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు వసతి, రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి" అని నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహానాడులో.. మొదటి రోజు తెదేపా విది విదానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



# బుమ్రాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశం?

**అక్షిత ప్రతినిధి :**

రోహిత్ శర్మ భారతీయ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ కూడా అదే బాటలో పయనించి టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. భారతీయ క్రికెట్ జట్టులోని ఈ ఇద్దరు గొప్ప ఆటగాళ్ళు టెస్ట్ మ్యాచ్‌ల నుంచి రిటైర్ అవ్వడంతో భారతీయ క్రికెట్ బోర్డుకు అతి పెద్ద



సవాల్‌గా మారింది. వారి తర్వాత ఆటగాళ్లను భర్తీ చేసుకోవడంతోపాటు కెప్టెన్‌ను నియమించడం కూడా టఫ్ టాస్క్ అని చెప్పాలి. ఇప్పుడు జట్టు నాయకత్వాన్ని ఎవరికి అప్పగించాలి అనే చర్చ అటు బోర్డులో ఇటు సోషల్ మీడియా, మిగతా ప్లాట్‌ఫామ్స్‌లో నడుస్తోంది. అలాంటి సమయంలో భారతీయ క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పేరు ఎక్కువగా వినిపిస్తోంది.జస్ప్రీత్ బుమ్రా ప్రమాదకర బౌలింగ్ ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లలో భయాన్ని రేపుతుంది. బుమ్రా భారతదేశంలో మాత్రమే కాదు, విదేశీ గ్రౌండ్‌పై కూడా అద్భుతమైన బౌలింగ్ చేస్తాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ నుంచి దక్షిణాఫ్రికా వరకు బుమ్రా తన బౌలింగ్‌తో తన సత్తా చాటుకున్నాడు. బుమ్రా వికెట్లు తీయడంతోపాటు రన్స్ ఇవ్వకుండా చాలా పొదుపుగా బౌలింగ్ చేసే జాగ్రత్తలు తీసుకుంటాడు. ప్రత్యర్థి జట్టుకు అతని బంతులను ఆడటం సులభం కాదు. బుమ్రా భారతదేశం మాత్రమే కాదు, ప్రపంచంలోని ఉత్తమ బౌలర్లలో ఒకడు.జస్ప్రీత్ బుమ్రాను భారతీయ టెస్ట్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా చేయడానికి అతని మానసిక స్థితి ఒక పెద్ద కారణం. బుమ్రా కెప్టెన్‌గా ఉంటూ జట్టును చక్కగా నిర్వహిస్తాడు. బుమ్రా 2024 బార్డర్–గావస్కర్ ట్రోఫీ మొదటి మ్యాచ్‌లో భారత జట్టుకు కెప్టెన్సీ చేశాడు. ఆస్ట్రేలియాలోని పెర్త్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారతదేశం 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బుమ్రా కెప్టెన్‌గా 8 వికెట్లు తీశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసుకుని ఆస్ట్రేలియాలో తన ముద్ర వేశాడు.జస్ప్రీత్ బుమ్రా చాలావరకు చాలా కూల్‌గా ఉన్నట్టు కనిపిస్తాడు, కానీ ప్రత్యర్థి జట్టుతో సమానంగా పోటీ పడే మ్యాచ్‌లలో బుమ్రా అగ్రెసివ్‌నెస్ కూడా కనిపిస్తుంది. విరాట్, రోహిత్ కెప్టెన్సీలో కనిపించే వాడివేడీ బుమ్రా కెప్టెన్సీలో కూడా కనిపించవచ్చు. కానీ ఇంకా బుమ్రా కెప్టెన్ అవ్వడం గురించి బీసీసీఐ నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. టెస్ట్ జట్టు కెప్టెన్ పోటీలో శుభ్‌మన్ గిల్ పేరు కూడా ఉంది.బుమ్రాకు తరచూ ఫిట్‌నెస్ ఇష్యూలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇది మైనస్ అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు. సిరీస్ అంతటా నిలకడగా ఆడగల వ్యక్తిని సెలెక్టర్లు నియమించే అవకాశం ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. సెలెక్టర్లు త్వరలోనే నిర్ణయాన్ని ఖరారు చేస్తారని భావిస్తున్నారు,



## టెస్టు ర్యాంకింగ్స్?లో టాప్ పొజిషన్?..

### చరిత్ర సృష్టించిన జడేజా

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ఇండియా ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా నయా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ క్రికెట్?లో ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాని రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు. బుధవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్?లో టాప్ పొజిషన్? పదిలం చేసుకున్నాడు. ప్రస్తుతం జడ్డూ 400 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే జడేజా టెస్టు చరిత్రలోనే అరుదైన రికార్డ్ సాధించాడు. టెస్టు ర్యాంకింగ్స్?లో? ఆల్?రౌండర్ విభాగంలో అత్యధిక రోజులు టాప్ ప్లేస్?లో ఉన్న ప్లేయర్?గా ఘనత సాధించాడు. గత 1151 రోజుల నుంచి జడేజానే టెస్టు ఆల్?రౌండర్ల విభాగంలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు చరిత్రలో టాప్? ప్లేస్?లో కొనసాగడం ఇదే అత్యధికం. కాగా, 2022లో రవీంద్ర జడేజా టెస్టు ఆల్?రౌండర్ల లిస్ట్?లో అగ్ర స్థానంలోకి దూసుకొచ్చాడు. అప్పుడు వెస్టిండీస్ మాజీ కెప్టెన్ జేసన్ హోల్డర్?ను వెనక్కినెట్టి జడ్డూ టాప్?లో స్థిరపడ్డాడు. అప్పట్నుంచి మూడేళ్లకుపైగా ఆ స్థానాన్ని పదిలం చేసుకుంటూ వస్తున్నాడు. గతేడాది అద్భుతమైన గణాంకాలతో జడ్డూ ఆకట్టుకున్నాడు. 2024లో 29.27 యావరేజ్?తో 527 పరుగులు బాదాడు. అలాగే బౌలింగ్?లోనూ రాణించిన జడేజా 24.29 సగటుతో 48 వికెట్లు నేలకూల్చాడు. ఈ క్రమంలోనే 2024 ఐసీసీ టెస్టు టీమ్ ఆఫ్ ది ఇయర్?లో చోటు దక్కించుకున్నాడు. ఈ జట్టులో భారత్ నుంచి యశస్వీ జైస్వాల్, జడేజా, జస్ప్రీత్ బుమ్రా ముగ్గురికే చోటు దక్కింది. 2012లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన జడేజా టీమ్ఇండియాకు ఇప్పటిదాకా 80 మ్యాచ్?ల్లో ప్రాతినిధ్యం వహించాడు.

# మరిన్ని వడ్డీరేట్ల కోతలు..

### ఆరేండ్ల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం

### ఏప్రిల్‌లో 3.16 శాతానికి తగ్గిన ధరల సూచీ

### వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షల్లో రెపో కోతలకు అవకాశం

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను మరింతగా తగ్గించేందుకున్న అవకాశాలు మెరుగయ్యాయి. గత నెలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేండ్ల కనిష్ఠానికి తగ్గింది. ఏప్రిల్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.16 శాతంగా నమోదైనట్టు మంగళవారం విడుదలైన జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) డాటా చెప్తున్నది. 2019 జూలైలో 3.15 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లోకి ధరల సూచీ ఇప్పుడే శాంతించింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు ఇంకా దిగొస్తుందన్న అంచనాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) చొప్పున మొత్తం అర శాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గించింది. ఫలితంగా 6 శాతానికి దిగొచ్చింది.

### ఆర్బీఐ అనుకున్నట్టుగానే..

ఈ ఆర్థిక సంవత్సరం (2025–26) దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఓవరాల్‌గా 4 శాతంగా ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. తొలి త్రైమాసికం (ఏప్రిల్–జూన్)లో 3.6 శాతంగా, రెండో త్రైమాసికం (జూలై–సెప్టెంబర్)లో 3.9 శాతంగా, మూడో త్రైమాసికం (అక్టోబర్–డిసెంబర్)లో 3.8 శాతంగా, నాల్గో త్రైమాసికం (జనవరి–మార్చి)లో 4.4 శాతంగా నమోదు కావచ్చన్నది. ఈ ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్బీఐ విధానాన్ని ప్రకటిస్తుందన్నది తెలిసిందే. ఈ నేపథ్యంలో నెలవారీ గణాంకాలు అంచనాలకు తగ్గట్టుగానే వస్తుండటంతో వడ్డీరేట్లు ఇంకా తగ్గుతాయన్న అభిప్రాయాలు క్రమేణా పెరుగుతున్నాయి.

### ఎన్ఎస్ఓ డాటా ప్రకారం..

ఏప్రిల్‌లో కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, ఇతర ప్రొటీన్ సమృద్ధి ఆహారోత్పత్తుల ధరలు శాంతించాయి. దీంతో ఆహార ద్రవ్యోల్బణం గత నెలలో 1.78 శాతంగానే ఉన్నది. 2021 అక్టోబర్ తర్వాత ఇదే తక్కువ. గతంతో పోల్చితే ఆలుగడ్డ, టమాట, చికెన్, జీరా వంటివాటి ధరలు తగ్గాయని ఎన్ఎస్ఓ చెప్పుకొచ్చింది. ఇక అంతకుముందు నెల మార్చిలో 2.69 శాతంగా, నిరుడు ఏప్రిల్‌లో 8.7 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం ఉండటం గమనార్హం. అలాగే రిటైల్ ధరల సూచీ కూడా ఈ మార్చిలో 3.34 శాతంగా, గత ఏడాది ఏప్రిల్‌లో 4.83 శాతంగా ఉన్నట్టు ఎన్ఎస్ఓ ఈ సందర్భంగా తెలియజేసింది.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## పరిశ్రమలకు భూములేవి?

### టీజీఐఐసీలో నిలిచిన భూముల కేటాయింపు

### అధికార పార్టీ సిఫారసు ఉంటేనే దరఖాస్తుల పరిశీలన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

భారీగా పెట్టుబడులు తెస్తున్నట్టు, పారిశ్రామికరంగానికి పెద్దపీట వేస్తున్నట్టు ప్రభుత్వం పదేపదే చేస్తున్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదు. గత సంవత్సరకాలంగా పరిశ్రమల కోసం భూముల కేటాయింపును టీజీఐఐసీ నిలిపివేయడమే ఇందుకు నిదర్శనమని పరిశీలకులు పేర్కొంటున్నారు. చిన్నచిన్న యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలనుకునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు భూముల కోసం టీజీఐఐసీ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. కేవలం ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫారసు ఉన్నవారికి మాత్రమే భూములు విక్రయిస్తుండగా, ఎవరి సిఫారసు లేకుండా ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించే నాథుడే లేకుండాపోయాడు. సొంత వ్యాపారాలపై దృష్టి పెడుతున్న యువత ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ముందుకొస్తున్నారు. పారిశ్రామికరంగంలో 95 శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలే (ఎంఎస్ఎంఈ) ఉన్నాయి.



## నిరుపేద యాదవ సామాజిక వర్గ కుటుంబానికి 2,25,000.రూ. ఎల్ ఓ సి అందజేసిన...! కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గం చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన నిరుపేద యాదవ సామాజికవర్గానికి చెందిన దేవన బోయిన సుదర్శన్ తండ్రి నర్సింహులు కాలేయ సంబంధిత వ్యాధితోబాధపడుతుండగాస్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రెండు లక్షల ఇరవై ఐదు వేల రూపాయల (2,25,000) ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని వారి కుటుంబసభ్యులకు ఆసుపత్రిలో నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగాబాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ... సీఎంఆర్ఎఫ్ (ఎల్ ఓ సి )ని మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాగపురి కిరణ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేచరేణి గ్రామ అధ్యక్షులు దేవన బోయిన సత్యం,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే సార్వత్రిక సమ్మెను సక్సెస్ చేయాలి

### సీఐటియు నేత మల్లేశ్




**మిర్యాలగూడ, మే 14 అక్షిత ప్రతినిధి :**

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి కోరారు. బుధవారం రైస్ మిల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాల రాసేందుకు కేంద్ర ప్రభుత్వం పాత కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల ద్వారా కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నాదని విమర్శించారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తీప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. 20న సమ్మెలో భాగంగా సుందరయ్య పార్క్ నుండి రాజీవ్ చౌక్ వరకు కార్మికుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుణగంటి రామచంద్ర హమాలీ వర్కర్లు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి ..బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, మే 14 అక్షిత ప్రతినిధి :**

సమస్యల పరిష్కారానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రజలతో బుధవారం సమావేశం నిర్వహించారు. మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామపంచాయతీలో త్రాగునీటి, విద్యుత్ సమస్యలపై అధికారులతో కలసి గ్రామస్థుల సమక్షంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ సమావేశం నిర్వహించారు. గ్రామస్థుల నుంచి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ కాలనీలో కొత్త బోరు ఏర్పాటు చేయాలని, గడ్డగుడుతండా బోర్ పని చేయడం లేదని, ట్రాన్స్ ఫార్మర్ దిమ్మె నిర్మించాలని తండా వాసులు కోరారు. ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు మరలా పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చర్యకు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. నేరుగా తమ గ్రామానికి వచ్చి సమస్యలు



తెలుసుకున్నందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఎంపీఓ ఎం.రమేష్, మిషన్ భగీరథ, ఆర్డబ్లుఎస్ డిఇఇలు లరవి, వెంకట్ రెడ్డి, విద్యుత్ ఎడిఇ కోడిరెక్క రవికుమార్, కాంగ్రెస్ నాయకులు వి.చలపతిరావు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.




**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మిల్లర్లు మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి వేగవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి కలెక్టర్ వెబిక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం కొనుగోలు సెంటర్ నుండి ఎగుమతి అయి వచ్చిన లారీలను వెంటనే మిల్లర్లు మిల్లుల వద్ద వేగంగా దిగుమతి చేసుకోనెలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిల్లర్లు తప్పనిసరిగా హమాలీల సంఖ్యను పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు వచ్చిన వెంటనే ధాన్యం ఎగుమతి త్వరగా అయ్యేలా చూడాలని సెంటర్ ఇన్చార్జిలకు కలెక్టర్ ఆదేశించారు. గన్ని బ్యాగుల కొరకు సెంట్రించార్జిలు ముందు రోజే వివరాలు పంపాలని తెలిపారు. ఎండలు బాగా ఉన్నందున సాయంత్రం నుండి రాత్రి వేళలో ధాన్యం కొనుగోలు సెంటర్లో వద్ద లైట్లు ఏర్పాటు చేసి ధాన్యం ఎగుమతి జరిగేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇన్చార్జిలకు కలెక్టర్ పేర్కొన్నారు. హమాలీలు గ్రామం లోని ఒక ధాన్యం కొనుగోలు సెంటర్ పూర్తయిన వెంటనే వెళ్ళిపోకుండా ప్రక్కనే ఉన్న మరొక దాన్యం కొనుగోలు సెంటర్ వద్దకు వెళ్లి ఎగుమతి దిగుమతులలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సెంటర్ ఇన్చార్జీలు జాగ్రత్తగా వ్యవహరించాలని, ధాన్యం లోడు త్వరగా అయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. సెలవు రోజుల్లో కూడా మిల్లుల వద్ద దిగుమతి జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు .మండలాల వారిగా దాన్యం కొనుగోలు, అలాగే మిల్లుల వద్ద దిగుమతి గురించి కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సెంటర్ ఇన్చార్జిలకు కలెక్టర్ ఆదేశించారు .సంబంధిత అధికారులు ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని త్వరగా ధాన్యం ఎగుమతి దిగుమతులు జరిగేలా చర్యలు తీసుకోవాలని వారం రోజులలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వెబ్ ఎక్స్ వీడియో సమావేశంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డి సి ఓ పద్మ, డిఎం సివిల్ సప్లై ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్నాయక్,డిఎంమార్కెటింగ్ శర్మ, అధికారులు అన్ని మండలాల కొనుగోలు కేంద్ర సెంటర్లో ఇన్చార్జీలు సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డిని పరామర్శించిన గుత్తా





**మిర్యాలగూడ, మే 14 అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు వెంకట్ రెడ్డి మాతృమూర్తి రంగమ్మ స్వర్గస్థులైన విషయం తెలిసి మాడ్గులపల్లి మండలం పోరెడ్డిగూడెంలోని తన నివాసానికి వచ్చి వెంకట్ రెడ్డి కుటుంభ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ గుడిపాటి సైదులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలు నిర్మాణాలు

### సెట్ బ్యాక్ లేకుండా దుకాణాల నిర్మాణాలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ఒక ప్రైవేట్ ఆసుపత్రి ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా సెట్ బ్యాక్ లేకుండా షాపుల నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ శాఖ సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. రెసిడెన్షియల్ ఏరియా అయిన ఆ ప్రాంతంలో కొన్ని నెలల క్రితం ఆ ఇంటిలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. సాగర్ రోడ్డు నుండి రెడ్డి కాలనీకి వచ్చే రహదారిలో క్రాస్ పాయింట్లకు ప్రధాన రహదారి కావడంతో ఆ రోడ్డుపై ఉన్న ఇండ్ల యజమానులు అన్ని షాపులుగా మార్చేందుకు ఆసక్తి కనబరుస్తుండగా షాపులను కిరాయికి తీసుకునేందుకు బాగా డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో ఆ రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇండ్లన్ని షాపులుగా మారుతున్నాయన్నారు. యజమానులు కొందరు మాత్రం మున్సిపల్ అనుమతి లేకుండా సెట్ బ్యాక్ నిబంధనలను పాటించకుండా షాపు నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులకు స్థానికులు ఈ విషయం తెలిపినప్పటికీ సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు సందర్శించారే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ పాలకవర్గం పదవి కాలం పూర్తి కావడంతో ప్రత్యేక అధికారుల ఉండడంతో మున్సిపల్ అధికారుల పనితీరులో మార్పు కనిపిస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇటీవల రెడ్డికాలనీలో ఎస్బిఐ కాంప్లెక్స్ వెనుక నిబంధనలు పాటించని షాపుల సముదాయానికి సైతం మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చి చర్యలు మరిచారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై స్పెషల్ అధికారి అయిన జిల్లా అదనపు కలెక్టర్, చొరవ తీసుకొని మున్సిపల్ నిబంధనలు పాటించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# చైనా మ్యాపులో అరుణాచల్


### పలు గ్రామాలకు చైనా పేర్లు డ్రాగన్‌కు భారత్ ఘాటు హెచ్చరిక

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

అరుణాచల్ ప్రదేశ్ అంశంలో చైనా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి ఖండించింది. ఆ రాష్ట్రాన్ని తమ మ్యాప్‌లో చైనా చూపించుకుంటున్నది. ఇక అరుణాచల్‌లోని పేర్లను కూడా చైనా మార్చేసింది. కొత్తగా పేర్లు పెట్టడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. దీనిపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. ఇదో వ్యర్థ ప్రయత్నమని పేర్కొన్నది. అరుణాచల్ ప్రదేశ్ తమ దేశ భూభాగమని ఇండియా వెల్లడించింది. దీనిపై వృధా ప్రయాసలు మానాలని హితువు చెప్పింది. అరుణాచల్‌ను జాంగ్‌నాన్‌గా చైనా రిఫర్ చేస్తున్నది. టిబెట్‌కు దక్షిణ భాగంగా తన మ్యాప్‌లో ప్రదర్శిస్తున్నది. డ్రాగన్ చేస్తున్న ఆ ప్రయత్నాలు ఇండియా కొట్టివేసింది. పేర్లు మార్చే ప్రక్రియపై చర్యలు తీసుకోవాలని గతంలో రెండు దేశాల ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చాయి. భారత్‌లో అరుణాచల్ ప్రదేశ్ భూభాగం అని, ఆ రాష్ట్రాన్ని తమ నుంచి వేరు చేయలేరని విదేశాంగ శాఖ తెలిపింది. చైనా పేర్లను సృష్టిస్తోందని విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది. ఇండియాలో అరుణాచల్ అంతర్గతమని, విడదీయలేదని విదేశాంగ శాఖ తెలిపింది. గత ఏడాది ఏప్రిల్‌లో రెండు దేశాలు అనేక ప్రాంతాలకు పేర్లు పెట్టాయి. అరుణాచల్ ప్రదేశ్‌లో ఉన్న కొన్ని పట్టణాలక చైనా పేర్లు పెట్టింది. దీనికి బదులుగా టిబెట్‌లో ఉన్న 30 ప్రాంతాలకు ఇండియా పేర్లు పెట్టిన విషయం తెలిసిందే. పేర్లు పెట్టే పక్రియతో చైనా రాజకీయం చేస్తున్నట్లు ఇండియా ఆరోపించింది. అంతర్జాతీయ చట్టాలు, ద్వైపాక్షి ఒప్పందాల ప్రకారం ఆ పక్రియ నిలవదన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA





# ఏంటి సుమ పది రోజులు మౌన వ్రతం చేసిందా..

యాంకర్ సుమ గురించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొన్ని దశాబ్ధాలుగా తన యాంకరింగ్‌తో అలరిస్తూ వస్తుంది. ఈ క్రమంలో ఆమెకి హీరోయిన్స్‌ని మించి క్రేజ్ ఏర్పడింది. బుల్లితెర పై తిరుగులేని యాంకర్‌గా రాణిస్తున్న సుమ కనకాల తనదైన యాంకరింగ్ తో ఎన్నో టీవీషోలను విజయవంతంగా నడిపిస్తుంది. మాతృబాష తెలుగు కాకపోయినప్పటికీ తెలుగులో చాలా చక్కగా మాట్లాడుతుంది. ఎలాంటి ఈవెంట్ అయిన సింగిల్ హ్యాండ్‌తో డీల్ చేసే సత్తా సుమ సొంతం. సుమ కెరీర్ బినింగ్ లో పలు సీరియల్స్ లో నటించారు. వేయిపడగలు అనే సీరియల్ తో పరిచయం అయిన సుమ అందులో లీడ్ రోల్ చేసింది. ఆతర్వాత మేఘమాల సీరియల్ లో నటిస్తున్న సమయంలోనే రాజీవ్ కనకాలతో ప్రేమలో పడి అతనిని వివాహం చేసుకుంది.ప్రస్తుతం యాంకర్ సుమ టీవీ షోలు, సినిమా ఈవెంట్స్, తన యూట్యూబ్ ఛానల్ తో బిజీగా గడిపేస్తుంది. తన యూట్యూబ్ ఛానెల్‌లో చాట్ షో అనే ఇంటర్వ్యూ ప్రోగ్రాం చేస్తుండగా, ఇందులో తన వాయిస్ సమస్య గురించి చెప్పుకొచ్చింది. గతంలో నాకు వోకల్ నాడ్యూల్స్ వచ్చినపుడు డాక్టర్స్ నా వాయిస్ కి రెస్ట్ ఇవ్వమని చెప్పారు. చేసేదేం లేక పది రోజులు నేను మౌన వ్రతం చేశాను. నా వోకల్ కార్డ్స్ లో స్మాల్ బంప్స్ లాంటివి రావడంతో డాక్టర్ అస్సలు మాట్లాడొద్దు అన్నారు. దాంతో పది రోజులు మాట్లాడకుండా ఉన్నానని చెప్పుకొచ్చింది. వోకల్ నాడ్యూల్స్ అంటే మన గొంతులో మాట్లాడడానికి ఉండే నరాలకి వచ్చే సమస్య. ఇది ఎక్కువగా మాట్లాడడం, అరవడం వలన వస్తుంది.



# ఆ హీరోయిన్ దగ్గర జాబ్ చేసే ఛాన్స్.. క్వాలిఫికేషన్స్ ఇవే..!

నిరుద్యోగులకి జాబ్ దొరికింది అంటే ఆ ఆనందమే వేరు. ఇక హీరోయిన్ దగ్గర జాబ్ చేసే ఛాన్స్ వస్తే ఎగిరి గంతేయాల్సిందే. మరి ఆ అవకాశాన్ని ఎందుకు మిస్ చేసుకుంటారు. మల్లేశం సినిమాతోనే మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న అనన్య నాగళ్ల ప్లే బ్యాక్ అనే సినిమాతో సక్సెస్ సాధించింది. ఇక వకీల్ సాబ్ చిత్రంతో అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రతి సినిమతో తన మార్క్ సెట్ చేస్తున్న అనన్య నాగళ్ల సిల్వర్ స్క్రీన్ మీద నటిగా పేరు తెచ్చుకుంది. ఇక సోషల్ మీడియాలో ఫోటో షూట్లతో మెప్పిస్తుంటుంది. ఉన్నత చదువులు అభ్యసించి సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా కెరీర్ ప్రారంభించిన ఈ అమ్మడు సినిమాలపై మక్కువతో ఇండస్ట్రీలోకి వచ్చింది. అయితే మొదట షార్ట్ ఫిల్మ్స్ చేసి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది.



# రామయ్యా పాటకు జేజేలు

మెగాస్టార్ చిరంజీవి ‘విశ్వంభర’ నుంచి ఇటీవలే ‘రామ రామ..’ అంటూ భక్తి భావాలతో కూడిన ఓ గీతాన్ని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడీ పాట యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలుస్తున్నది. ఇప్పటికే రెండున్నర కోట్లకుపైగా వ్యూస్ సాధించిన రికార్డు సృష్టించింది. అదే విధంగా అన్ని మ్యూజిక్ ఛార్ట్స్‌లో అగ్ర భాగాన కొనసాగుతున్నది. కోదండరాముడి గుణగణాలను కీర్తిస్తూ సాగిన ఈ పాట ప్రేక్షకులందరినీ అలరిస్తున్నది. చిరంజీవి నృత్యరీతులు, కీరవాణి బాణీ, రామజోగయ్య శాస్త్రి చక్కటి సాహిత్యం ఈ పాటలో ప్రధానాకర్షణలుగా నిలుస్తున్నాయని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ‘బింబిసార’ ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుదిదశలో ఉంది. ముందుకు చేస్తున్నారు.



# ‘స్పిరిట్’ కోసం 20కోట్లు?

అగ్ర కథానాయికలు సాధారణంగా పదికోట్ల లోపే పారితోషికాన్ని అందుకుంటారు. పాన్ ఇండియా ట్రెండ్ వల్ల ఇటీవలి కాలంలో వారి రెమ్యునరేషన్స్‌లో భారీ పెరుగుదల కనిపిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం ‘స్పిరిట్’ సినిమా కోసం బాలీవుడ్ అగ్ర నాయిక దీపికా పడుకోన్‌కు 20కోట్ల పారితోషికాన్ని ఆఫర్ చేశారని ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్నది. ఒకవేళ ఇదే గనుక నిజమైతే ఇప్పటివరకు అత్యధిక పారితోషికం అందుకున్న కథానాయికగా దీపికా రికార్డుల్లోకెక్కడం ఖాయమంటున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో ‘స్పిరిట్’ తెరకెక్కనుంది. వచ్చే నెలలో సెట్స్‌మీదికి వెళ్లనుందని సమాచారం. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్ ఠాకూర్, అలియాభట్, రష్మిక మందన్నతో పాటు పలువురు అగ్ర నాయికల పేర్లు వినిపించాయి. అయితే ఇప్పటివరకు అధికారికంగా ఎవరినీ ఖరారు చేయలేదు. తాజాగా దీపికా పడుకోన్ పేరు తెరపైకి వచ్చింది. ఆమె ఈ సినిమా కోసం 20కోట్ల భారీ పారితోషికాన్ని డిమాండ్ చేసిందని, మేకర్స్ కూడా అంతమొత్తం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని వార్తలొస్తున్నాయి. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ‘కల్కి 2898 ఏడీ’ చిత్రంలో ప్రభాస్-దీపికా కలిసి నటించారు. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో అపూర్వ విజయం సాధించింది.



# అభిమానుల కోసం పక్కా ప్రణాళికతో..

ఏడాదికి ఓ సినిమాను అభిమానులకు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు ఎన్టీఆర్. ఆయన నటిస్తున్న బాలీవుడ్ పానిండియా మల్టీస్టారర్ ‘వార్ 2’ ఈ ఏడాది ఆగస్ట్ 14న విడుదల కానుంది. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే 90 శాతం పూర్తయింది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. ఇందులో తారక్ క్యారెక్టర్ గురించి బీటౌన్‌లో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇందులో తారక్‌ది నెగెటివ్ షేడ్స్ ఉండే పాత్రని, హృతిక్ పాత్రకు ధీటుగా ఆయన పాత్ర ఉంటుందని తెలుస్తున్నది. ఇదిలావుంటే.. మరోవైపు ప్రశాంత్‌నీల్ ‘డ్రాగన్’(వర్కింగ్ టైటిల్) సినిమా షూటింగ్‌ను కూడా మొదలుపెట్టేశారు ఎన్టీఆర్. ఇటీవలే మంగుళూరులో కీలక సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. తారక్ కూడా షూట్‌లో పాల్గొన్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇక తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ‘దేవర %-% 2’ను కూడా పట్టాలెక్కించే పనిలో ఉన్నారట తారక్. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ దాదాపు పూర్తి కావొచ్చింది. తొలిపార్ట్‌ని మించేలా అద్భుతమైన స్క్రిప్ట్‌ని దర్శకుడు కొరటాల శివ సిద్ధం చేస్తున్నారని సమాచారం. ఈ సినిమా షూటింగ్‌ను వచ్చే ఏడాది మార్చి నుంచి మొదలుపెట్టనున్నారట. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. అనిరుధ్ సంగీత దర్శకుడు. ఈ విధంగా వరుసగా సినిమాలు చేస్తూ మంచి జోష్ మీదున్నారు తారక్.

# వేములవాడలో వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛందంగా బంద్

## వేముల వాడ ఆలయం వివాదంపై బంద్ కు పిలుపు

## అందరితో చర్చించండంటూ మంత్రి దిశానిర్దేశం

**వేములవాడ, అక్షిత ప్రతినిధి :**

:రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే శంకుస్థాపన చేసింది. పనులు కూడా ప్రారంభించింది. దాదాపు.. రెండెళ్ల వరకు కూడా భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం ఉండదు. అయితే.. పూజాలు, అభిషేకాలు మాత్రం జరుగుతుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ క్రమంలో రాజన్న ఆలయం డెవ్ లప్ మెంట్ పనుల్ని స్వాగతిస్తునే.. మరోవైపు స్థానిక ప్రజలు, భక్తులు.. రెండెళ్ల పాటు స్వామి వారి దర్శనం కల్పించకుండా ఉండే నిర్ణయంను వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. ఇది తమ మనోభావాలకు చెందిన అంశమన్నారు. ఈరోజు వేముల వాడ వ్యాప్తంగా వ్యాపారులు, భక్తులు, స్థానికులు బంద్ ను పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో వేముల వాడలో ఎక్కడికక్కడ శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు గట్టి బందో బస్తు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా.. వేముల వాడ వివాదంపై తాజాగా...మంత్రి కొండా సురేఖ రియాక్ట్ అయ్యారు. రాజన్న దేవాలయ కమిషనర్, ఈవో ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజన్న ఆలయం విస్తీర్ణం పెంపుపై అపోహాలపై చర్చించారు. కేవలం భక్తుల సౌకర్యం కోసమే.. ఆలయం విస్తీర్ణం పెంపును చేపట్టామని దేవాలయ అధికారులు స్పష్టం చేశారు. ఆలయం విస్తీర్ణంపై ప్రజల్లో ఉన్న అపోహల్ని తొలగించి, అన్ని వర్గాల ప్రజలతో చర్చించాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# 6000 మంది ఉద్యోగులు తొలగింపు

## టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం

## 3 శాతం ఉద్యోగులను తొలగిస్తున్న సంస్థ

న్యూఢిల్లీ, ఇటీవల గూగుల్ లేఆఫ్స్ తర్వాత ఇప్పుడు మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఉద్యోగులను తొలగించనుంది. 6000 మంది ఉద్యోగులు అంటే మొత్తం ఉద్యోగులలో దాదాపు 3 శాతం మందిని మైక్రోసాఫ్ట్ తొలగించనుంది. ఇందులో అన్ని స్థాయిల ఉద్యోగులు ఉండనున్నారు. ఇది సంస్థపై విస్తృత ప్రభావం చూపుతుంది. గతంలో 2023లో మైక్రోసాఫ్ట్ 10,000 మంది ఉద్యోగులను తీసివేసింది. కంపెనీ చరిత్రలో అది అతిపెద్ద ఉద్యోగుల తొలగింపు కాగా, తాజాగా తీసుకుంటున్న నిర్ణయం మైక్రోసాఫ్ట్ చరిత్రలో 2వ అతిపెద్ద లేఆఫ్స్ అని చెప్పవచ్చు. కంపెనీ నుంచి తొలగింపునకు గురైన ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ సంస్థ రెండు ఛాయిస్‌లు ఇస్తుంది. ఫస్ట్ ఛాయిస్: ఉద్యోగుల సేవలు నిలిపివేసిన తర్వాత 60 రోజులపాటు జీతం ఇవ్వడం. ఆ ఉద్యోగులు బహుమతులు, బోనస్‌లు పొందడానికి అర్హులు. ఒక ప్రకటనలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధి సీఎన్‌బీసీతో మాట్లాడుతూ.. డైనమిక్ మార్కెట్‌లో సంస్థ విజయానికి అవసరమైన నిర్మాణాత్మక మార్పులను ఎప్పటికప్పుడూ మార్పులు చేస్తుంటామని తెలిపారు. పనితీరు ఆధారంగా తొలగించనున్న ఉద్యోగులకు మెరుగు పడేందుకు సంస్థ కొంత సమయం ఇవ్వనుంది. లేదా వారు 16 వారాల వేతనంతో గ్లోబల్ వాలంటరీ సెపరేషన్ అగ్రిమెంట్ సెలక్ట్ చేసుకోవచ్చు. గత సంవత్సరం జూన్ నాటికి మైక్రోసాఫ్ట్‌లో మొత్తం 2,28,000 మంది ఉద్యోగులు ఉండగా, వారిలో వాషింగ్టన్‌లో 1985 మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. అందుకే సంస్థ తన మొత్తం ఉద్యోగులలో 3 శాతం మందిని తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఖర్చుల నియంత్రణతో పాటు కృత్రిమ మేధస్సు (%ూ×%)లో భారీ పెట్టుబడిని పెట్టాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. ఖర్చుల తగ్గింపు, కొత్త టెక్నాలజీ కోసం పెట్టుబడులు మళ్లించాలన్న నిర్ణయాలతో మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగుల తొలగింపుపై నిర్ణయం తీసుకుంది. మైక్రోసాఫ్ట్ అన్ని నిర్వహణ నియంత్రణలను మరింత పెంచి, వ్యవస్థీకృత వర్క్ విధానం పాటించడంతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పై ఫోకస్ చేస్తోంది. ఏఐపై భారీగా




పెట్టుబడులతో కొత్త టెక్నాలజీ ఆవిష్కృతం చేసే దిశగా మైక్రోసాఫ్ట్ అడుగులు వేస్తోంది. కానీ మైక్రోసాఫ్ట్ నిర్ణయం కారణంగా కంపెనీ ఉద్యోగుల్లో 3 శాతం మంది ఉపాధి కోల్పోయి తీవ్ర సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలుస్తోంది.

# బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

## ఇండియన్ ఆర్మీ హుంకారానికి తలొగ్గిన పాక్ గొప్ప మనసు చాటుకున్న భారత్.. పాక్ రెంజర్‌ను వదిలేసిన ఇండియన్ ఆర్మీ



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ అంగీకారం నడుస్తుంది. ఈ క్రమంలో.. భారత్ జవాన్..పూర్ణమ్ కుమార్ షా.. 2025 ఏప్రిల్ 23న అనుకోకుండా బోర్డర్ దాటడంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ షాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఇండియన్ ఆర్మీ పాక్ తో చర్చలు జరుపుతుంది. ఈ నేపథ్యంలో.. పాక్ రేంజర్ల అదుపులో ఉన్న %దీూఖీ% జవాన్ పూర్ణమ్ కుమార్ షాను భారత్ కు అప్పగించారు. బీఎస్ఎఫ్.. జవాన్ పూర్ణమ్ సాహును అటారీ బార్డర్ వద్ద సరిహద్దు దళాలకు పాక్ అప్పగించింది. దీన్ని బీఎస్ఎఫ్ అఫిషియల్ గా తెలిపింది. బీఎస్ఎఫ్ 182 క బెటాలియన్ కు చెందిన పూర్ణమ్.. పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ సెక్టార్ లో.. విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన ఏప్రిల్ 23న సరిహద్దు వద్ద కొంత మంది రైతులతో కలిసి గస్తీ కాస్తుండగా.. అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే చెట్టు కన్పించడంతో.. అక్కడ విశ్రాంతి తీసుకున్నాడు. అది పాక్ భూభాగంలో ఉన్న విషయం గుర్తించలేకపోయాడు. దీంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ ను కస్టడీలోకి తీసుకున్నాయి. ఈ క్రమంలో జవాన్ విడుదల కోసం.. రెండు దేశాల మధ్య భద్రత దళాలు చర్చలు జరిపాయి. ఈ క్రమంలో ప్రెగ్నెంట్ అయిన జవాన్ భార్య..కేంద్రాన్ని తన భర్తను విడిపించాలని అభ్యర్థించింది. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీ పలు పర్యాయాలు పాక్ తో సంప్రదింపులు జరిపింది. ఈ నేపథ్యంలో దిగొచ్చిన పాక్.. పూర్ణమ్ ను విడుదల చేసింది. ప్రస్తుతం పూర్ణమ్ షాను అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. ప్రస్తుతం మనదేశ జవాన్ కు ఇండియన్ ఆర్మీ వెంటనే సీక్రెట్ ప్రదేశంలో తీసుకెళ్లి పలు మెడికల్ టెస్టులు చేయిస్తుందని తెలుస్తోంది. గతంలో భారత వైమానిక దళం వింగ్ కమాండర్ అభినందన్ వర్థమాన్ భారత్ బార్డర్ దాటి పాక్ భూభాగంలోకి విమానం లాండ్ చేశాడు. దీంతో పాక్ రేంజర్ లు..అభినందన్ వర్థమాన్ ను అదుపులోకి తీసుకున్నారు. అప్పుడు కూడా ఇండియా.. దాయాదితో చర్చలు జరిపింది. 10 రోజుల తర్వాత వింగ్ కమాండర్ అభినందన్ వర్తమాన్ ను పాక్ విడుదల చేసింది. ఆయనకు నిర్వహించిన టెస్టులే ఇప్పుడు బీఎస్ఎఫ్ జవాన్ కు కూడా నిర్వహిస్తారు. ముఖ్యంగా బీఎస్ఎఫ్ జవాన్ శరీరంలో ఏదైన బగ్ లేదా మరేదైన గూఢాచార్య పరికరాలు, చిప్ లు అతని శరీరంలో అమర్చారా..? అన్నదానిపై ఇండియన్ ఆర్మీ మెడికల్ అధికారులు నిర్వహిస్తారు. కొన్నిరోజుల పాటు.. బీఎస్ఎఫ్ జవాన్ ను సీక్రెట్ గా అబ్జర్వేషన్ లో ఉంచి, అతని కదలికల్ని ప్రత్యేకంగా అబ్జర్వ్ చేస్తారు. అప్పటి వరకు ఆయనను ఇతరులతో మాట్లాడటానికి కూడా అధికారులు అనుమతించరు. ముఖ్యంగా పాక్ అదుపులోకి తీసుకున్న తర్వాత జరిగిన పరిణామాలు.. మొదలైన విషయాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు జవాన్ తో లోతుగా విచారించనున్నారు. ఆయన చెప్పే విషయాలు, బాడీ మూవ్ మెంట్ అన్నింటిని కూడా సిబ్బంది పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సీక్రెట్ టెస్టుల్ని నిర్వహించి.. అతని శరీరం అంతా స్కాన్ చేసి.. ఆ తర్వాత మాత్రమే మరల అతనిని విధుల్లోకి తీసుకుంటారని తెలుస్తోంది. మరోవైపు ఇండియా,పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుంది. అయిన కూడా ఈ వివాదం మాత్రం ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా ఉందని చెప్పుకొవచ్చు. ఇప్పటికే భారత్ ప్రధాని మోదీ.. ఇక మీద పాక్ నుంచి ఏచిన్న దాడి జరిగిన పాక్ పైయుద్ధం ప్రకటించి నామరూపాల్లేకుండా చేస్తామన్నారు. పాక్ తమను పదే పదే అణుదాడులతో భయపెట్టాలని చూస్తుందన్నారు. తమ వద్ద ఉన్న అణుబాంబులు దీపావళి కోసం దాచుకొలేదని మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిధి దాటితో పరిస్థితులు ఘోరంగా ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే ప్రధాని మోదీ.. త్రివిధ దళాలకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇండియా, పాక్ ల మధ్య సీజ్ ఫైర్ వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. పాక్ దేశానికి చెందిన ఒక రెంజర్.. బార్డర్ దాటి మన దేశం భూభాగంలోకి ప్రవేశించాడు. ముహమ్మద్ అల్లాహ్ మన భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించాడు. వెంటనే అతడ్ని ఇండియన్ ఆర్మీ అరెస్ట్ చేసింది. మరొవైపు గతంలో మన దేశానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా.. పాక్ భూభాగంలోకి అనుకొకుండా వెళ్లాడు. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ క్రమంలో మనం పాక్ రెంజర్ ను, పాక్ మన బీఎస్ఎఫ్ జవాన్ ను వదిలిపెట్టాయి. ముఖ్యంగా దౌత్యంతో ఈ సమస్య పరిష్కారం అయ్యింది. ఈ మేరకు పాక్ ఆర్మీ అధికారులు ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఈ మార్పిడి దౌత్య సంబంధాలలో సానుకూల మార్పును సూచిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# చైనా, టర్కీలు భారత్‌కు శత్రుదేశాలే!

## యుద్ధ సమయాన బయటపడిన చైనా, టర్కీ బుద్ధి

## చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు

## పాకిస్థాన్‌కి అండగా ఉంటామని చైనా ముందే ప్రకటన

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో హిందూ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడి తర్వాత భారత్ దానికి కారణమైన వారిని శిక్షించేందుకు 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం పాకిస్థాన్ లోపల ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసి, ప్రపంచానికి తన సైనిక శక్తిని చాటింది. ఈ విజయాన్ని అంతర్జాతీయ వేదికపై పంచుకునేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ ఢిల్లీలో 70 దేశాల రక్షణ ప్రతినిధులను ఒక ప్రత్యేక సమావేశానికి ఆహ్వానించింది. కానీ, ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించలేదు. ఎందుకంటే.. చైనా.. పాకిస్థాన్‌కి అండగా ఉంటామని ముందే ప్రకటించింది. ఇక పాకిస్థాన్‌కు సన్నిహితంగా మారిన టర్కీని సమావేశానికి భారత్ ఆహ్వానించినప్పటికీ, ఆ దేశ రక్షణ ప్రతినిధి రావడం అవసరం లేదని భావించారు. చైనా, పాకిస్థాన్ మధ్య లోతైన సంబంధాలు ఉన్నాయి. పాకిస్థాన్‌ని నిరంతర స్నేహితుడిలా మారిన చైనా, భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్‌కి ఆయుధాలు సరఫరా చేస్తోంది. అంతేకాదు.. పాక్‌తో కలిసి.. భారత్‌కి వ్యతిరేకంగా చాలా కుట్రలు పన్నుతోంది. అందుకే భారత్ ఈ సమావేశానికి చైనాను పూర్తిగా దూరం పెట్టింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్, పాకిస్థాన్ సరిహద్దులో చైనా తయారుచేసి, ఇచ్చిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను ధ్వంసం చేసింది. ఈ సమాచారం చైనా ముందు బహిర్గతం కాకూడదని భారత్ భావించింది. అందుకే ఈ సమావేశానికి చైనాను ఆహ్వానించడం వ్యూహాత్మకంగా సరైనది కాదని నిర్ణయించింది. పాకిస్థాన్‌కు మరో సన్నిహిత స్నేహితుడైన టర్కీని ఈ సమావేశానికి ఆహ్వానించారు, కానీ ఆ దేశ ప్రతినిధి రాకుండా నిరాకరించారు. టర్కీ ఒక జూనియర్ అధికారిని పంపాలని భావించింది, కానీ భారత్ అలాంటి తక్కువ స్థాయి ప్రాతినిధ్యాన్ని అంగీకరించబోమని స్పష్టం చేసింది. దీని అర్థం స్పష్టం. భారత్ ఇప్పుడు దౌత్యపరంగా కూడా తన స్నేహితులు, శత్రువులు ఎవరనే విషయాన్ని నిర్ణయిస్తోంది. ఈ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా 70 దేశాల ప్రతినిధులకు ఆపరేషన్ సిందూర్ విజయాల గురించి వివరించారు. సైన్యం, వాయుసేన, నౌకాదళం, అంతరిక్షం, సైబర్, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలను కలిపి, ఉగ్రవాద కేంద్రాలను ఎలా నాశనం చేశారో వివరించారు. ఈ దాడి కేవలం ఉగ్రవాదులపైనే జరిగిందనీ, పాకిస్థాన్‌లో సామాన్య పౌరులపై కాదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ తప్పుడు ప్రచారాలను కూడా ఈ సమావేశంలో బట్టబయలు చేశారు. సమాచార యుద్ధంలో కూడా భారత్, పాకిస్థాన్‌ను ఎలా వెనక్కి నెట్టిందో చూపించారు. అంతర్జాతీయ వేదికపై కచ్చితమైన వాస్తవాలతో భారత్ వాదనను బలంగా ప్రదర్శించారు. ఈ ఘటనను బట్టీ.. భారత్ ఇప్పుడు సరిహద్దుల దగ్గర మాత్రమే కాకుండా, దౌత్యపరమైన అంశాల్లో కూడా తన స్థానాన్ని బలోపేతం చేస్తోందని స్పష్టం చేసింది. చైనా, టర్కీలకు ఒక రకమైన హెచ్చరికలు పంపినట్లైంది. ఈ రెండు దేశాలూ.. భారత్ దృష్టిలో ఇప్పుడు బ్యాడ్ నేమ్ తెచ్చుకున్నాయి. ఈ యుద్ధం ద్వారా భారత్‌కి రష్యా మరింత దగ్గర అవ్వగా.. చైనా, టర్కీ బుద్ధి బయటపడింది. ఆ రెండు దేశాలతో అప్రమత్తంగా ఉండాలనే విషయం స్పష్టమైంది.

# 10కోట్ల మంది

# రైతులకు శుభవార్త

## వచ్చే నెలలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చివరి విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా తమ ఈ కేవైసీని పూర్తి చేయాలి. పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్లో కూడా ఈ రూల్ పాటించాలని స్పష్టంగా చెప్పారు. ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రూ. 2,000 మొత్తం రైతుల అకౌంట్లో జమ కాదు. అంతేకాదు రైతులు తమ భూమి రికార్డులు సరి చూసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్స్ ఆధార్ కార్డులతో లింక్ అయి ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఈ ముఖ్యమైన పనులు పూర్తవ్వకుంటే రావాల్సిన డబ్బులు అకౌంట్లో ఆగిపోతాయి. రైతులు తమ ఇళ్ల నుంచే ఓటీపీ ఆధారిత పద్ధతిలో సులభంగా ఈ కేవైసీని పూర్తి చేయవచ్చు. హెూంపేజీలో కనిపించే ఈ కేవైసీ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. తర్వాత ఆధార్ కార్డ్ నెంబర్, అక్కడ కనిపించే సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేయాలి. సెర్చ్ పై క్లిక్ చేసి ఆ తర్వాత ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి. మొబైల్ కు ఓటీపీ వస్తుంది. దాన్ని అక్కడ ఎంటర్ చేస్తే ఇ కేవైసీ ప్రక్రియ కంప్లీట్ అవుతుంది.

# మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం

## పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారిక ప్రకటన

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను టార్గెట్ చేసి విరుచుకుపడింది. ఈ వైమానిక దాడుల్లో అనేక మంది టెర్రరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో జైషే మహమ్మద్ అధినేత మసూద్ అజార్ ఫ్యామిలీకి చెందిన 14 మంది మృతి చెందడం గమనార్హం. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రభుత్వం స్పందిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు రూ. కోటి చొప్పున నష్టపరిహారం అందజేస్తామని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారికంగా ప్రకటన చేశారు. ఈ ప్రకారం, మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం వచ్చే అవకాశముంది. వైమానిక దాడుల్లో తన సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య, మరదలు, మరో ఐదుగురు చిన్నారులు మృతిచెందినట్లు మసూద్ అజార్ ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే. మసూద్ అజార్ ఫ్యామిలీలో ప్రస్తుతం అతనొక్కడే బ్రతికి ఉన్నట్లు భావిస్తున్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

గురువారం, 15 మే 2025 పేజీలు : 8

## విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



వార్త 8లో

# 40 కోట్లతో అదనపు బ్లాక్ నిర్మాణం

82000 చదరపు అడుగులలో నిర్మించనున్న నూతన అదనపు బ్లాక్ పనులకు భూమి పూజ

అదనపు గదుల నిర్మాణంతో ఉద్యోగులకు అన్ని వసతులు

జిల్లా కలెక్టర్



వార్త 2లో



## దళిత రత్న అవార్డు గ్రహీతను కలిసిన ఘనపురం పెద్దలు.

వార్త 8లో



## రైతులకు ఇబ్బంది కల్గించొద్దు

వార్త 8లో

## అభివృద్ధి పనులు పది కాలాల పాటు ఉండేలా నాణ్యతతో చేపట్టాలి



వార్త 3లో

# పెండింగ్ పనులన్నింటిని 15 రోజుల్లో పూర్తి చేయాలి



వార్త 2లో



## ఉపాధి హామీ కాంగ్రెస్ ఘనతే

వార్త 8లో

# 40 కోట్లతో అదనపు బ్లాక్ నిర్మాణం

## 82000 చదరపు అడుగులలో నిర్మించనున్న నూతన అదనపు బ్లాక్ పనులకు భూమి పూజ

## అదనపు గదుల నిర్మాణంతో ఉద్యోగులకు అన్ని వసతులు

## జిల్లా కలెక్టర్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాలను నిర్మించిన విషయం తెలిసిందే. నల్గొండ జిల్లాలో మాత్రం గతంలో నిర్మించిన పాత భవనంలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు, పలు జిల్లా అధికారుల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరం కేవలం 250 సీట్ల సామర్థ్యంతో ఉన్నందున తరచూ నిర్వహించే పెద్ద పెద్ద సమావేశాలు, సమీక్ష సమావేశాలకు ఈ హాలు సరిపోకపోవడం,డి ఎం హెచ్ ఓ,డీ ఈ ఓ వంటి మరికొన్ని కార్యాలయాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం బయట ఉండడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రస్తుతం కొనసాగుతున్న నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోనే 40 కోట్ల రూపాయలతో అదనపు బ్లాకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గత నెల 28 న ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు అదనపు బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు .అయితే బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నూతనంగా నిర్మించనున్న అదనపు బ్లాక్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఏప్రిల్ 28 న రాష్ట్ర రోడ్లు, భవనాలు, నీపారుదల శాఖ మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కలెక్టరేట్లో నిర్మించనున్న అదనపు బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, 40 కోట్ల రూపాయలతో 82,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో జి, ప్లస్ టు విధానంలో ఈ అదనపు బ్లాక్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ బ్లాకులో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఎలివేషన్, అత్యాధునిక డిజైన్లతో భవనాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 250 సీట్ల సామర్థ్యం కలిగిన సమావేశ మందిరం సమీక్ష సమావేశాలకు, ఇతర పెద్ద పెద్ద సమావేశాలకు సరిపోవటం లేదని తాను ఆర్ఆర్బీ శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే అదనపు బ్లాక్ ను మంజూరు చేయడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన అదనపు బ్లాకు భవన నిర్మాణాన్ని ఎనిమిది నుండి పది నెలల వ్యవధి లో పూర్తి చేయనున్నామని ఆమె వెల్లడించారు.ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, రోడ్లు ,భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి ,డిప్యూటీ ఇంజనీర్లు ఫణిజా, గణేష్, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై. అశోక్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు శాస్త్రయుక్తంగా పూజలను నిర్వహించి అదనపు బ్లాక్ నిర్మాణ పనులను ప్రారంభించారు.





# పెండింగ్ పనులన్నింటిని 15 రోజుల్లో పూర్తి చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రోజువారి తనిఖీలలో భాగంగా నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నార్కెట్ పల్లి మండలంలో పర్యటించారు. పలు ప్రభుత్వ సంస్థల ను,ప్రభుత్వ సిబ్బంది పనితీరును పరిశీలిం చారు. ముందుగా జిల్లా కలెక్టర్ మండలంలోని బ్రాహ్మణ వెల్లేములలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కేంద్రానికి వచ్చిన వరి ధాన్యాన్ని, రికార్డుల నిర్వహణను, ట్రక్ షీట్లను తనిఖీ చేశారు. మూడు, నాలుగు రోజుల్లో ఈ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు మొత్తాన్ని పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇందుకుగాను ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ను ఆదేశించారు. అలాగే బ్రాహ్మణ వెల్లెముల ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ధాన్యాన్ని నల్గొండలోని రైస్ మిల్ కు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పక్కనే ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యుత్ ,తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్ సౌకర్యాలన్నింటి పరిశీలించారు. పెండింగ్ పనులన్నింటిని 15 రోజుల్లో పూర్తి చేసి శాసనసభ్యుల ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా



కలెక్టర్ నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ డాక్టర్ల,సిబ్బంది, పనితీరును, హాజరు రిజిస్టర్లను, మందులు స్టాక్ రిజిస్టర్ అన్నిటినీ పరిశీలించిన అనంతరం ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా ఇక్కడ సిబ్బందికి టాయిలెట్స్ లేవని టాయిలెట్స్ కావాలని, అదేవిధంగా రోగులకు బెంచీలు కావాలని విజ్ఞప్తి చేయగా జిల్లా కలెక్టర్ నిధులనుండి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, సంబంధిత సంస్థల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.



# ఉద్యోగుల సమస్యలకి పరిష్కారం కోసం ముందుకు సాగాలి

- విద్యుత్ ఉద్యోగులసంక్షేమ సంఘం జెండావిష్కరణ
- హాజరైన రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్యామ్ మనోహర్, ప్రధాన కార్యదర్శి రమేష్ మేడి

రామన్నపేట అక్షిత ప్రతినిధి



విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ %డ% ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో రామన్నపేట సబ్ డివిజన్ మహా బైక్ ర్యాలి నిర్వహించి, జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్యామ్ మనోహర్, ప్రధాన కార్యదర్శి రమేష్ మేడి లు హాజరయ్యారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు సిహెచ్ సూర్యనారాయణ అధ్యక్షతన స్థానిక జేపీ గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భారతదేశ కార్మిక ఉద్యమానికి, ప్రత్యేకించి నిమ్నజాతి ఉద్యోగుల సముచిత జ్ఞాన ప్రభావితానికి గురయ్యారని అన్నారు. ప్రతి మానవుడు ఒక మహోత్తరమైన ఆశయం కోసం జీవిస్తూ తన మేధాశక్తి అంతా అందరికి వినియోగించాలి తన ఆశయం సిద్ధించేంత వరకు శ్రద్ధాశక్తులతో, పట్టుదలతో పనిచేయాలి. అలాంటి కార్యదీక్ష పట్టుదలతోనే ఇప్పుడు మానవుడు ఎన్నో విజయాలను సాధించగలుగుతున్నాడు. మానవునికి సత్ప్రవర్తన చాలా ముఖ్యం గుణవంతుడు కానివాడెంతటి విద్యావంతుడైనా నిష్ప్రయోజనమే సౌశీల్యతలేని విద్య నిరుపయోగమే. కార్మిక రంగంలో నిమ్న జాతీయులకు ప్రత్యేక సమస్యలున్నవి. అందుచేత వారు ప్రత్యేక





సంఘంగా ఏర్పడి తీరాలి. తమ ప్రత్యేక సమస్యలను సంఘం ద్వారా పరిష్కరించుకుంటూ సాధారణ సమస్యలను సహచర సంఘంతో కలిసి పని పరిష్కరించుకోవచ్చు సాంఘీక పరిణామం జరగందే రాజకీయ పరిణామం జరగదన్నారు. నిమ్న జాతీయులు నేడు ఎదుర్కొంటున్న సాంఘిక, రాజకీయ, కార్మిక సమస్యల దృష్ట్యా వారు బహుముఖ పోరాటం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రవీందర్, పి. ఆనంద్ బాబు కంపెనీ అధ్యక్షులు, జి.బీమపల్లి కంపెనీ ప్రధాన కార్యదర్శి, నరసింహా వర్కింగ్ ప్రెసిడెంట్, సోమ్లా నాయక్ అడిషనల్ సెక్రెటరీ, యాదాద్రి భువనగిరి జిల్లా సూపరింటెంట్ ఇంజనీర్ ఆర్.సుధీర్ కుమార్, కే హరీష్ కుమార్ ఎస్ఏఓ, డి ఎస్.మల్లికార్జున్ గౌడ్ డి ఈ, ఎస్. వెంకటేశ్వర్లు డి ఈ భువనగిరి, ఎమ్.ఆర్.రవిందర్ రీజినల్ ప్రెసిడెంట్,బొట్ల రాజేశ్వర్ రీజినల్ సెక్రెటరి, ముత్యాల బిక్షపతి డివిజన్ సెక్రెటరీ, బి.జంగయ్య డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, కే నరసింహ అదనపు కార్యదర్శి సిహెచ్ లింగం కోశాధికారి మహిళా ప్రతినిధి కే కృష్ణవేణి, రామన్నపేట సభ్యులు లీడర్ డి.అశోక్ , చౌటుప్పల్ సబ్ డివిజన్ లీడర్ చుక్క భాస్కర్, రామన్నపేట సెక్షన్ లీడర్ కే సైదులు, వలిగొండ సెక్షన్ లీడర్ డి.అశోక్ కుమార్, బి.కిరణ్ చౌటుప్పల సెక్షన్ లీడర్, ఈ



శ్రీనివాస్ నారాయణపురం సెక్షన్ లీడర్, డి.బాబు పోచంపల్లి సెక్షన్ లీడర్, ఎం.శిరీష చౌటుప్పల్ ఈ ఆర్వో సెక్షన్ లీడర్ యాదాద్రి భువనగిరి జిల్లా, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు పది కాలాల పాటు ఉండేలా నాణ్యతతో చేపట్టాలి

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-రఘునాథపాలెం మండలం చింతగుర్తిలో రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం /అక్షిత బ్యూరో :

అభివృద్ధి పనులు పది కాలాలపాటు ఉండేలా నాణ్యతతో చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం ఎస్సి కాలనీలో సిఆర్ఆర్ (ఎస్సిపి) నిధులు 40 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు డ్రైన్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో అభివృద్ధి పనులను క్రమపద్ధతిలో చేపట్టామని తెలిపారు.సీసీ రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులను వర్షాకాలం లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ప్రస్తుతం చేసే పనులు పది కాలాలపాటు ఉండేలా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు.మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్యం పాటిస్తేనే మన ఆరోగ్యం బాగా ఉంటుందని అన్నారు. రైతులు పంట మార్పిడి విధానం అమలు చేయాలని ఆయిల్ పామ్ వంటి లాభ సాటి పంటలు సాగు చేయాలని తెలిపారు.విద్య వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపట్టిందని మంత్రి తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో వైద్య కళాశాల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని ఆదర్శ మండలంగా దీనిని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు పకడ్బందీగా చేపట్టామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఎఎంసి చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- ముత్యాలమ్మ,ఎల్లమ్మ తల్లులకు ప్రత్యేక పూజలు చేసిన చిరుమర్తి

రామన్నపేట అక్షిత ప్రతినిధి

ముత్యాలమ్మ, ఎల్లమ్మ తల్లుల చల్లని చూపు అందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో గ్రామదేవతల కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ ప్రజలందరూ భక్తి భావం పెంపొందించుకోవాలని,గ్రామదేవతల దీవెనలు వెల్లంకి గ్రామం పై ఉండి, గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని,పాడి పంటలు సమృద్ధిగా పండాలని,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, ఎండి అమీర్,నాయకులు కన్నెబోయిన బలరాం,ఎడ్ల నరేందర్ రెడ్డి, పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి,వరికుప్పల బాబురావు, పర్ని మాధవరెడ్డి, ఎడ్ల శ్రీధర్ రెడ్డి, పాశం సతీష్ రెడ్డి పాల్గొన్నారు.



# కొమురవెల్లి మల్లికార్జున స్వామిని సందర్శించుకున్న ఏసిపి యస్.సదానందం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**





కొమురవెల్లి మల్లికార్జున టెంపుల్ ఆవరణ చుట్టుపక్కల ప్రదేశాలు గంగ రేగిచెట్టు శ్రీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం, స్పెషల్ దర్శనం, తదితర ప్రదేశాలను పరిశీలించారు. దేవుని దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సిబ్బందికి సూచించారు. టెంపుల్ చుట్టుపక్కన ఆవరణలో సీసీ కెమెరాలు పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని తెలిపారు.జేబు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఎక్కువగా నమోదవుతున్న కేసుల గురించి చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజును అడిగి తెలుసుకున్నారు.పిక్ ప్యాకెటింగ్ దొంగతనాలు జరగకుండా టెంపుల్ ఆవరణ చుట్టుపక్కల ప్రదేశాలలో విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని తెలిపారు.బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహించే సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.గంజాయి ఇతర మత్తుపదార్థాలపై నిఘా ఉంచాలన్నారు.శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు. సైబర్ నేరాలు, జరిగే దొంగతనాలు,రోడ్డు ప్రమాదాల గురించి,గ్రామాలను సందర్శించినప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజల సమస్యలు తీర్చడానికి అధికారులు సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజా రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలన్నారు. ఫిర్యాదుదారుల పట్ల ప్రతి ఒక్కరూ మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గురుజకుంట గ్రామ శివారులో ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్టును తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, కొమురవెల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్, ఆర్ ఐ లను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**దుబ్బాక అక్షిత ప్రతినిధి**

:రాయపోల్ మండలానికి నూతన తహసీల్దారుగా కృష్ణమోహన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజమల్లు బదిలీపై రావడంతో యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సింగం శశికాంత్ అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణమోహన్, ఆర్ ఐ లకు పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తహసీల్దారుగా పనిచేసిన శ్రీనివాస్, ఆర్ఐ గా పనిచేసిన భాను ప్రకాష్ బదిలీపై కలెక్టరేట్ వెళ్లారు. అలాగే కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ విభాగంలో పనిచేసిన కృష్ణమోహన్ రాయపోల్ నూతన తహసీల్దారుగా,ఆర్ఐ గా రాజమల్లు బదిలీపై వచ్చారని వారిని యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆహ్వానం పలకడం జరిగిందన్నారు. మండలంలోని రైతులు, విద్యార్థులు సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ ఎల్లప్పుడూ మండల ప్రజలకు అధికారులు ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులు రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొంగరి దయాకర్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి ఇంద్రకరణ్, నాయకులు లక్ష్మా రెడ్డి, మాజీ ఎంపిటిసి కొత్తపల్లి స్వామి,గుంటి నర్సింలు, స్వామి, పాపని ఆంజనేయులు,దుర్గ ప్రసాద్, నరేష్, కుమార్,స్వామి,మన్నె నరేష్,తుడం నర్సింగరావు, స్వామి,తిరుడి స్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలను సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందాలి

## - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## - రైతన్న ట్రేడర్స్ ఎరువుల షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

అవకాశాలను సృష్టించుకుంటూ యువత స్వయం ఉపాధి పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నీల ఐలయ్య ఏర్పాటుచేసిన రైతన్న ట్రేడర్స్ ఎరువుల షాపును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...యువత ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని స్వశక్తితో వాటిని సాధించేలా కష్టపడాలన్నారు. నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.అవకాశాలను సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందేలా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయం అన్నారు.నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులుఅందించి, రైతుల మన్నలను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అలీఖాన్, నాయకులు మేక అశోక్ రెడ్డి, వనం చంద్రశేఖర్, పృధ్వీరాజ్, ఎండి అక్రమ్, తిరుగుడు మల్లికార్జున్,కర్నాటి లింగస్వామి, వహీద్ ,నాగటి ఉపేందర్, సాల్వేరు లింగం,చంద్రశేఖర్, తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# తాడిచెట్టు పై నుండి పడిన కల్లుగీత కార్మికుని పరామర్శించిన...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా లింగాల గణపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన దూసరి లక్ష్మీనారాయణ తండ్రి కిష్టయ్య రోజు వారి వృత్తిలో భాగంగా రాఘవరెడ్డి బావి దగ్గర... శుక్రవారం రోజున సాయంత్రం 5 గంటలకు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో... మోకు జారి కింద పడడం జరిగింది. తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు కలిసి జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోయారు. విషయం తెలవగానే చికిత్స పొందుతున్న దుసరి లక్ష్మీనారాయణ ను బుధవారం రోజు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి డాక్టర్ అడిగి తెలుసుకున్నారు. తలకు 12 కుట్లు పడ్డాయి వెన్నుపూస మూడు తాళ్ల విరిగింది చేతులకు మోకాళ్ళకు బలమైన గాయాలు తగిలిన అని వీరిని వరంగల్ ఎం జీ ఎం కు తీసుకుపొమ్మని డాక్టర్ సూచించారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ... దూసరి లక్ష్మీనారాయణ కు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని... వారి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని... తాడి కార్పొరేషన్ నుండి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం అందించాలని... ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం త్వరగా ఇచ్చి గీత కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరుతూ... అలాగే జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారితోపాటు, జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు బసవగాని మహేందర్, కుటిగంటి రమేష్, ,తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి...!

### ధాన్యం కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ...!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





బుధవారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, నిన్నటితో ముగిసిన భూ భారతి - రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం గురించి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్ లతో సమీక్షించి, కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి మాడ్యూల్ లో వచ్చిన వివిధ భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ మేరకు సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, మిస్సింగ్ నంబర్, భూ సేకరణ, కోర్టు కేసులు, డిజిటల్ సంతకం వంటి మాడ్యూల్ లలోని సమస్యల పరిష్కారంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. అలాగే ఈ భూ సమస్యల దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో మొత్తం (1060) దరఖాస్తులు రాగా, ప్రత్యేకంగా ఇప్పటివరకు తహసీల్దార్ కార్యాలయానికి (300) దరఖాస్తులు వచ్చాయని, ఇంకా కూడా భూ సమస్యదారులు నేరుగా కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు సమర్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అనంతరం స్థానికంగా గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో రైతుల నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం బస్తాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యం తగదని, ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. అదే విధంగా రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం విక్రయంలో వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? అని ఆరా తీశారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, లారీల కొరత లేకుండా చూడాలని, వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని, ధాన్యం తడవకుండా జాగ్రత్త వహించే బాధ్యత కేంద్ర నిర్వాహకులదేనని తెలిపారు. గోనె సంచులు, టార్పాలిన్ లు సరిపడా అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. రైతులు తేమ శాతాన్ని పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ పర్యవేక్షణలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్ లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ దిన్నె గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలో గ్రామానికి చెందిన మడ్డి లింగయ్య 60,000 వేల రూపాయలు మరియు, కోదాటి సైదులు 55 వేల రూపాయల చెక్కులను బుధవారం పెంచికల్ దిన్నె గ్రామంలో,నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి ఆదేశానుసారంతో, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులకు పంపిణీ చేశారు. వారు అనారోగ్య రీత్యా వివిధ హాస్పిటల్లో చికిత్స చేయించుకోగా,ఆర్థిక సహాయం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధి కోసం అప్లై చేయగా,వారికి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అనారోగ్య రీత్యా ఆర్థికంగా మమ్ముల ఆదుకున్న తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వల్లంశట్ల లచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీరమాచనేని కృష్ణయ్య , మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు, మండల నాయకులు వల్లంశట్ల కృష్ణయ్య , వల్లంశెట్ల వెంకటేశ్వరరావు , పెండెం హరిబాబు , సిరికొండ రామకృష్ణ , సిద్ధపంగ సైదులు , యల్లబోయిన మధు , కోడి బిక్షం , కోడి సైదులు , కోడి రెక్క పవన్ , బుర్రి పిచ్చయ్య , రవి , వెంకటేశ్వర్లు

# వరంగల్ కోట ను సందర్శించి తమ అందాలతో అలరించిన ప్రపంచ సుందరీమణులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**





బుదవారం హెరిటేజ్ ప్రాంతాల సందర్శన లో బాగంగా వరంగల్,హన్మకొండ లోని వెయ్యి స్తంభాల ఆలయం చేరుకున్న సుందరీమణుల కు స్వాగత గీతం తో ఆహ్వానం పలికిన చిన్నారులు. అనంతరం ఖిలా వరంగల్ కు చేరుకుని సుందరిమణులు తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుచీర,పట్టు పరికిణిలు కట్టుకొని తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగ వరంగల్ కోట సందర్శించిన ప్రపంచ సుందరిమణులు. స్థానికులను అలరించారు.ప్రభుత్వం పోలీసు యంత్రాంగం కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసి సుందరీమణుల పర్యటన విజయవంతం చేసారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మహదేవని శ్రీనివాస్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

సిద్ధిపేట జిల్లా, కొమురవెల్లి మండల గ్రామానికి చెందిన కాపర్తి వాసవి - మల్లికార్జున్ దంపతుల కుమార్తె మాధురి - దీక్షిత్ వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు శామీర్ పేట లోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో కొమురవెల్లి మండల పాత్రికేయ మిత్రులుమరియు నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవని శ్రీనివాస్.



# రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీల మీద ఉన్న సోయి రైతులపై ఎందుకు లేదు






**ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనే దిక్కులేక రైతులు ఆవేదన చెందుతున్నారు**

**గన్ని బ్యాగులు లేవు**

**లారీల కొరత ధాన్యపు రాశుల చుట్టూ తిరగాల్సిన వారు అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నారు**

**పండించిన పంటకు కోతలు తరుగు పేరిట 3నుంచి 5కేజిల వడ్లు**

**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

**డిండి/ అక్షిత ప్రతినిధి :**

ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం డిండి మండలం టీ.గౌరారం,తవక్లపూర్, డిండి,గొనబోయినపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం చొరవ తీసుకొని లారీల కొరత లేకుండా చూడాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతుల ధాన్యం కొనుగోలుపై ఎందుకు లేదని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం జరగలేదని ఆయన గుర్తు చేశారు.అధికారులు రైతుల నుండి 3 కేజిల వడ్లను తరుగు పేరిట కట్ చేస్తున్నారని అలాంటిది వెంటనే ఆపాలని హెచ్చరించారు.జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రద్ధ తీసుకొని ధాన్యం కొనుగోలు పూర్తి చెయ్యాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతుల ఉసురు పోసుకుంటున్నారని ఆయనకు పాలన చేతకాకుంటే వెంటనే గద్దె దిగిపోవాలని అన్నారు, మంత్రులకు గాలి మోటార్ల మీద ఉన్న సోయి ప్రజలపై పెడితే బాగుంటుందని ఉన్నారు.ఎన్నికల ముందు కేసీఆర్10,000 వేల రూపాయలు ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో 15,000 వేల రూపాయలు ఇస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వరావు, పిఎసిఎస్ ఛైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,మాజీ ఎంపీపీ సలహాదారుడు మాధవరం జనార్దన్ రావు,పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ మల్లయ్య,గొడుగు వెంకటయ్య,రాఘవా చారి, పెద్దులు,గిరామోని శ్రీను, వెంకట్రావు,రవీందర్ రావు,తండు చంద్రయ్య,జయంత్,కృష్ణయ్య, తిరుపతయ్య,తాండు శ్రీను,వెంగల్ రావు,శ్రీను,ఫీరు మహ్మద్,గుర్రం సురేష్,రషీద్,నార్య నాయక్, బాసీదు,వినోద్,నరేష్,రేనయ్య, తదితరులు ఉన్నారు.

# దౌల్తాబాద్ లో ఆధార్ సెంటర్ ఉన్నా లేనట్లే ?

## మధ్యాహ్నం ఒకటి కావస్తున్న ఆధార్ సెంటర్ తెరవని నిర్వాహకులు - ఇబ్బంది పడుతున్న జనాలు ఎస్ఎఫ్ఐ




**కొడంగల్, అక్షిత ప్రతినిధి:**

కొడంగల్ నియోజక వర్గం దౌల్తాబాద్ మండల కేంద్రం లో గల ఆధార్ సెంటర్ నిర్వాహకుల వల్ల తీవ్ర ఇబ్బందులకు కురవుతున్న ప్రజలు మధ్యాహ్నం 1 కావస్తున్న తెరవని వైనం,ప్రతి పథకానికి ఆధార్ అడుగుతున్న ప్రభుత్వాలు కానీ దాని నిర్వహించడం లో మాత్రం విఫలం అవుతూ వేసవి కాలం లో చిన్న చిన్న పిల్లలను వేసుకొని తల్లి దండ్రులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది ,కాబట్టి సమయానికి అనుకూలంగా ఆధార్ సెంటర్ ను తెరిచి నిర్వహించాలని ఉన్నత అధికారులు స్పందించి ఇంకో ఆధార్ సెంటర్ ను అయిన ఏర్పాటు చెయ్యాలని ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజు కుమార్ గౌడ్ డిమాండ్.

# సైనిక అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన యూత్ నాయకులు పెరుమళ్ళ సతీష్.



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

బుధవారం పాలకీడు మండల కేంద్రం లో సైనిక అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన యూత్ నాయకులు పెరుమళ్ళ సతీష్. సాయంత్రం ఏడు గంటలకు పాలకీడు మండల కేంద్రంలోని ఆపరేషన్ సింధూర్లో ప్రాణాలు కోల్పోయిన మన దేశ సైనికులకు ఘనంగా కొవ్వొత్తుల ప్రదర్శన చేసి,ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల యువత పాల్గొని దేశభక్తిని చాటుకోవడం జరిగింది.



# ఘనంగా బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు పుట్టినరోజు వేడుకలు.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

నేరేడుచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆఫీసు నందు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హుజూర్ నగర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల, మరియు పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్నిగ్రామల బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# అడవిదేవులపల్లి నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన వి.రాగ్య నాయక్

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

అడవిదేవులపల్లి మండల నూతన తహసిల్దార్ గా వి.రాగ్య నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు



# 27 సంవత్సరాల క్రితం ప్రమాదం లో మృతి చెందిన వారి కుటుంబాలకు న్యాయం

## -కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి సమీపంలో 21-9-1998 సంవత్సరం లో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామానికి చెందిన షేక్ బోదుల్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు.కేసు కోర్ట్ కు వెళ్లి కొంతకాలం తర్వాత ఆగిపోయింది. అయితే కేసును పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు బాధితులకు న్యాయం జరగాలనే ఉద్దేశం తో చొరవ తీసుకుని లాయర్ గా ఆకుల శేఖర్ ని ఏర్పాటు చేసి కేసును ముందుకు తీసుకెళ్లారు.అయితే ఎట్టకేలకు మృతుల కుటుంబాలకు న్యాయం జరిగింది. కార్మిక సహాయ కమీషనర్ ఖమ్మం కోర్ట్ మృతులకు నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చింది. దీంతో బాధితులకు అనుకూలంగా తీర్పు రావడం తో కేసును ముందుకు తీసుకుపోయి తమ కుటుంబాలకు న్యాయం జరిగేలా చూసిన బచ్చలకూరి నాగరాజు కి వారు కృతజ్ఞత తెలియజేసారు.ఈకేసులో కార్మిక అధికారి పోట్ల కృష్ణవేణి కొరట్లగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కొత్తపల్లి సుబ్బారావు సహకరించారు. కొత్తపల్లి వెంకటేశ్వర్లు కు 57000 వేలు నష్టపరిహారం అందింది.వెంకటేశ్వర్లు భార్య నాగమణి కి 57000 వేల చెక్కును అందించారు. బోదుల్ భార్య మహబూబ్ బీ కి 60,159 నష్ట పరిహారం అందించాల్సి ఉంది.మరికొంత పరిహారం వరంగల్ కోర్టు నుంచి రావాల్సి ఉంది.

# మండలంలో మరింత నాణ్యతమైన విద్యుత్...



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

నంగునూర్ మండలంలోనీ రాంపూర్ మరియు ఆంక్షాపూర్ సబ్స్టేషన్ పరిధిలో గల 7 గ్రామాలలో పెరిగిన లోడ్ దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు నూతనంగా రాంపూర్ సబ్స్టేషన్ లో 5 యంఏ స్థానంలో 8 యంఏ ఏర్పాటు మరియు ఆంక్షాపూర్ సబ్స్టేషన్ లో 3.15 యం వి ఏ స్థానంలో 5 యం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామని విద్యుత్ శాఖ ఎస్ఈ టి ఆర్ చంద్ర మోహన్ తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ లోడ్ కు అనుగుణంగా పవర్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం పెంచామని డీఈ రామచంద్రయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీ సుధాకర్ రెడ్డి ,ఏఈ మారుతి మరియు లైన్ ఇనస్పెక్టర్, లైన్ మెన్ ఇతర విద్యుత్ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు. మగ్దుంపుర్ గ్రామ రైతులు ఎస్ ఈ సన్మానించారు.

# దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి గోడపత్రిక ఆవిష్కరణ..

## 20 మే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మికుల పని బంద్ సిఐటియు..

## పెండింగ్ వేతనం వెంటనే ఇవ్వాలి.కాంట్రాక్టు విధానం రద్దు చేయాలి..

## కాంట్రాక్ట్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి.సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మున్సిపల్ వార్డు కార్యాలయం వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 20 మే 2025 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సమావేశం నిర్వహించి, వాల్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఏం చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్పొరేట్ పెట్టుబడిదారుల దోపిడీ తీవ్రతరం చేసే దానికి ఉపయోగపడే నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న లేబర్ చట్టాలను హక్కులను యధాతథంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ ప్రకారం రోజుకి 178 రూపాయలు నెలకు 4576 రూపాయలు వేతనం నిర్ణయించడం దుర్మార్గం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెబుతున్నప్పటికీ ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేసింది అన్నారు. 8 గంటల పని దినాన్ని నీరుగార్చి 12 గంటలు పని విధానాన్ని అమలు చేయాలని మరియు శాశ్వత ఉద్యోగాల స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం తీసుకొచ్చి ఎలాంటి నోటీసు లేకుండా కార్మికుల యొక్క ఉద్యోగాలను తొలగించుకునే వెసులుబాటును యాజమాన్యాలకు కల్పించడం పచ్చి దుర్మార్గమన్నారు. ఈ విధంగాచేస్తే కార్మికులు తమ హక్కుల కోసం సంఘటితం కాకుండా, బానిసలుగా మార్చి కార్మికుల పోరాటాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. సంవత్సరాలు తరబడి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల పర్మినెంట్, పనికి భద్రత, కనీస వేతనాలు అమలవుతాయని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న కార్మికుల ఆశలకు మోడీ ప్రభుత్వం శాశ్వతంగా సమాధి కడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించటానికి, కార్మిక వర్గంపై పాలకవర్గాలు చేస్తున్న దాడిని ఎదుర్కోవటానికి మే 20 నాడు జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలనికోరారు. మున్సిపల్ కార్మికులకు ఆదివారాలు పండుగలు సందర్భంగా అందరికి వర్తించేలా సెలవులు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ , ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నరసింహ శ్రీను వెంకట్ కే లక్ష్మి రత్నం పెంటమ్మా, రేణుక యాదమ్మ సువర్ణ భాగ్యలక్ష్మి, మౌనిక దుర్గయ్య యాదయ్య వెంకటి మరియు తదితర కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.



# భూములను కాపాడడానికే "భూ భారతి" చట్టం

## సాంస్కృతిక సారధి పాలకుర్తి శ్రీకాంత్

**తిరుమలగిరి/నాగారం, అక్షిత ప్రతినిధి:-**

నాగారం మండలం మామిడిపల్లి గ్రామంలో భూ భారతి పై అవగాహన కల్పిస్తూ భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు చేసుకోవడానికి గతంలో పోర్టల్ లో 33 మాడ్యూళ్ళు ఉండేవి. అయితే భూ భారతిలో ఈ విధానాన్ని సులభతరం చేశారు. మాడ్యూల్ల సంఖ్యను 33 నుంచి ఆరుకు కుదించారు. ఈ నూతన చట్టం ప్రకారం మ్యూటేషన్ కు మ్యాపు తప్పనిసరిగా ఉంటుంది. వారసత్వ భూముల విషయంలో తప్పులు జరగకుండా చర్యలు చేపట్టాలని క్షేత్రస్థాయి విచారణ తర్వాతే ప్రక్రియ ముందుకు సాగుతుంది నిర్ణీత కాలంలో విచారణ చేసి తరువాతనే పాస్ పుస్తకాలు జారి అవుతాయి ఈ ఏడాది జనవరి 9న రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్ యాక్ట్ (ఆర్ ఓ ఆర్) 2025 భూభారత చట్ట రూపు దాల్చింది భూభారతిలో ఎక్కడి నుంచైనా భూముల వివరాలను చూసుకునేలా డిస్ ప్లే చేస్తారు. భూ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు కానుంది. 11 కాలములతో కొత్త పహానిని ఏర్పాటు చేయనున్నారని సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ కళాజాత సమావేశంలో మాట్లాడినారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాల పై గంజాయి డ్రగ్స్ నిర్మూలనపై కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# దళిత రత్న అవార్డు గ్రహీతను కలిసిన ఘనపురం పెద్దలు.

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

గణపురం గ్రామ కమిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ పెద్దలు హైదరాబాద్ ఉన్న దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మరియు కంటెస్టెడ్ ఎమ్మెల్యే దళితరత్న అవార్డు గ్రహీత బొజ్జ యాదగిరి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గణపురం గ్రామ కమిటీ పెద్దలు వచ్చే నెల అంబేద్కర్ ఓపెనింగ్ కార్యక్రమానికి రావలసిందిగా బొజ్జ యాదగిరి నీ కోరగా బొజ్జ యాదగిరి మాట్లాడుతూ కార్యక్రమాన్ని మంచిగా మేధావులందరి నీ అంబేద్కర్ ఓపెనింగ్ పిలిపించి గొప్పగా డాక్టర్ అంబేద్కర్ ఓపెనింగ్ కార్యక్రమాన్ని అందరిని కలుపుకుని పోయే దిశగా ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సిద్దిపేట్ మెదక్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, కొడ ముంజ బాల్ నర్స్ మాదిగ, గణాపురం సాయిలు మాదిగ, కొంకటి మల్లయ్య మాదిగ,కొంకటి బాబు కొంకటి తిరుపతి భావండ్ల విజేందర్ కొంకట బిక్షపతి గణపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కల్గించొద్దు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :**

అడ్డగూడూరు మండల పరిధిలోని మానాయి కుంట గ్రామంలో పి ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని తాలు లేకుండా శుభ్రం చేసి 17% మ్యాచర్ వచ్చే విధంగా ఆరబెట్టాలని సూచించారు. నిర్వాహకులు త్వరితగతిన లారీలు తెప్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యాన్ని మిల్లులోకి పంపాలని సూచించారు. మిల్లుకు వచ్చిన వరి ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతు అయ్యేలా మిల్లులను సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు తహసిల్దార్ శేషగిరిరావు, డిటి నరసింహారావు, ఆర్ఐ ఉపేందర్, పిఎసిఎస్ సీఈఓ వెంకటేశ్వర్లు, ఏఈఓ నవనీత సర్వేయర్ శ్రీ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కాంగ్రెస్ ఘనతే

## ఎమ్మెల్యే మందుల సామేలు

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :**

ఉపాధి హామీ పథకం ప్రారంభించిందే కాంగ్రెస్ ప్రభుత్వమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండలం తన సొంత గ్రామమైన ధర్మారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి పనులు చేస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకోని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి పేదల జీవితంలో మార్పు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది ఉపాధి పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని అన్నారు, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి, సన్న బియ్యం పథకాలు అమలవుతున్నాయన్నారు . అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి అన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్,ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్





## చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు...

## మిల్లర్లు ధాన్యం వెంటనే దిగుమతి చేసుకోవాలి.

## ఇందిరమ్మ ఇండ్లు పరిశీలన..

## వన మహోత్సవం నాటికి మొక్కలు సిద్ధం చేయాలి..

## యూనిఫామ్ లు త్వరగా పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

జిల్లాలో చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందని రైతులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ భరోసా ఇచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తిరుమలగిరి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా తిరుమలగిరి ఎ ఎస్ ఆర్ రైస్ మిల్లును ఆకస్మితంగా తనిఖీ చేశారు. మిల్లర్లను కొనుగోలు సెంటర్ నుంచి వచ్చిన లారీలను వెంటనే దిగుమతి చేసుకోవాలని హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. అనంతరం రాజన్న కోక్య నాయక్ తండాలో ని నర్సరీ ని సందర్శించి బెడ్ లో ఉన్న ఖాళీలను అందులో నూతన విత్తనం ను వేసి వన మహోత్సవం నాటికి మొక్కలను సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించినరు. రాజన్న కొక్య నాయక్ తండా లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. ఇసుక సకాలంలో అందుతుందా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం చేసే మేస్త్రిని ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం పూర్తిచేయాలని తెలిపినారు. తదుపరి తొండలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రంలోని సీరియల్ రిజిస్టర్ లను తనిఖీ చేసి సీరియల్ ప్రకారమే కాంట వేసి మిల్లుల కి తరలించాలని నిర్వాహకుల కి సూచించారు. నాణ్యత కలిగిన ధాన్యమును కొనుగోలు చేసి గ్రేడింగ్ ను ముందే రైతులకు తెలియజేయాలని నిర్వాహకులకు తెలిపినారు. ఇప్పటి వరకు తొండ ఐకేపీ కొనుగోలు కేంద్రం నుండి 5539.20 క్వింటాల ధాన్యం మిల్లులకి తరలించటం జరిగిందని నిర్వాహకులు కలెక్టర్ కి తెలియజేసారు. తొండ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్థుల యూనిఫాంల కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. యూనిఫాములను పరిశీలించి నాణ్యతగా కుట్టాలని మహిళలను కోరారు.తొండ గ్రామపంచాయతీ రికార్డులను ఆకస్మితంగా తనిఖీ చేశారు. తదుపరి నిర్మాణంలో ఉన్న తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయం పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శానిటేషన్త్రాగు నీరు సరఫరా, టాక్స్ వసూలు, బిల్డింగ్ అనుమతులు, యల్ ఆర్ ఎస్ పై పలు విషయాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సివిల్ సప్లై మేనేజర్ ప్రసాద్, తహసిల్దార్ బి. ప్రసాద్, తిరుమలగిరి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎం పీ డీ వో .లాజర్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఏ పి ఎం. మధుసూదన్, ఎం. పీ. ఓ. భీమ్ సింగ్, ఆర్ ఐ లు, పంచాయతీ కార్యదర్సులు యాకుబ్ రెడ్డి,కిరణ్, సి ఎఫ్ లక్ష్మణ్ నాయక్, వి ఏ ఓ సంధ్య, సులోచన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**డిండి/ అక్షిత ప్రతినిధి :**

డిండి మండలంలోని తవక్లాపూర్ కొత్తతండా గ్రామానికి చెందిన కొర్ర అంజలి రవీందర్ నాయక్ కుమార్తె వెన్నెల సురేష్ వివాహా వేడుకల్లో దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,కుర్మ రెడ్డి,అల్వాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, సీనియర్ నాయకులు రుక్మా రెడ్డి,తిపర్తి రక్మా రెడ్డి, అడ్వకేట్ శ్రీనివాసులు,గ్రామ నాయకులు గణపతి నాయక్,పాండు నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీది సాయి,మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

